RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 59 ఆదివారం 12 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## ఏఐ హబ్, టీస్క్వేర్‌పై

# సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

- హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏఐ హబ్, టీస్క్వేర్ అభివృద్ధిపై సీఎం సమీక్ష
- నవంబర్ నెల చివరి కల్లా వి హబ్ పనులు ప్రారంభం కావాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు
- వి హబ్ నిర్మాణం కోసం జైకా ఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు
- వి హబ్‌లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔట్లెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచన



ఐకానిక్ బిల్డింగ్‌గా వి-హబ్ ఉండేలా నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏఐ హబ్, టీస్క్వేర్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, టీ ఫైబర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.నవంబర్ నెల చివరి కల్లా వి హబ్ పనులు ప్రారంభం కావాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. వి హబ్ నిర్మాణం - మిగతా 2 లో

## రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు



- హరీశ్ రావు ఘాటు వ్యాఖ్యలు
- సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు, పిల్లి అని హరీశ్ రావు ఎద్దేవా
- ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపుపై సీఎం మౌనం వహించడంపై తీవ్ర విమర్శ
- కర్ణాటకకు వెళ్లినా కృష్ణా జలాల గురించి మాట్లాడలేదని ఆరోపణ
- ఢిల్లీకి బ్యాగులు మోయడమే రేవంత్ పని అంటూ సెటైర్
- పొరుగు రాష్ట్రాలు నీళ్లు ఆపుకుంటే మన పరిస్థితి ఏంటని ప్రశ్న

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... నల్లమల పిల్లి" అని ఆయన ఘాటుగా విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కృష్ణా, - మిగతా 2 లో

## బీహార్‌లో భారీ ప్లాన్‌తో బరిలోకి ఒవైసీ ఎంఐఎం పార్టీ!



- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం సంచలన నిర్ణయం
- ఏకంగా 100 స్థానాల్లో పోటీ చేసేందుకు ప్రణాళిక
- 'ఇండియా' కూటమి నుంచి పొత్తుకు స్పందన కరవు
- రాష్ట్రంలో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడమే లక్ష్యం
- గత ఎన్నికల్లో ఐదు స్థానాలు గెలుచుకున్న ఎంఐఎం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో ఏకంగా 100 స్థానాల్లో పోటీ చేయాలని యోచిస్తున్నట్లు ప్రకటించింది. 'ఇండియా' కూటమి నుంచి పొత్తు కోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో, ఒంటరిగా తమ బలాన్ని నిరూపించుకోవాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈ పరిణామం బీహార్ రాజకీయాల్లో - మిగతా 2 లో

## ప్రత్యేక వేదికలో 41 కుటుంబాలను కలవనున్న విజయ్




- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాటు చేయాలని టీవీకే విజ్ఞప్తి
- బాధిత కుటుంబాలకు మాత్రమే వేదిక వద్దకు ప్రవేశం ఉంటుందన్న పోలీసులు
- పరిమిత సంఖ్యలో మాత్రమే మీడియాను అనుమతిస్తామన్న పోలీసులు

తమిళనాడులోని కరూర్ ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 41 మంది కుటుంబాలను ప్రముఖ సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ప్రత్యేక వేదికలో కలవనున్నారు. కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించాలని విజయ్ నిర్ణయించారు. బాధిత కుటుంబాలను - మిగతా 2 లో

## రైతుల ముఖంలో

# ఆనందం చూడడమే మా లక్ష్యం



- ప్రధాని నరేంద్ర మోదీ
- లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతి సందర్భంగా ఢిల్లీలో కార్యక్రమం
- ధనధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోదీ
- వ్యవసాయ రంగానికి రూ.35,440 కోట్లతో ఈ రెండు పథకాలను ప్రారంభించారు ప్రధాని మోదీ
- రూ.815 కోట్ల విలువైన అదనపు ప్రాజెక్టులకు శంకుస్థాపన

రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడేది లేదని, వాళ్లు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గత ప్రభుత్వాలు రైతుల గురించి ఏనాడు పట్టించుకోలేదని, ఎన్?డీఏ అధికారంలోకి వచ్చాక వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని పేర్కొన్నారు. దిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వేదికగా ఆయన దేశవ్యాప్తంగా పీఎం ధనధాన్య కృషి యోజన పథకం, పప్పుధాన్యాల ఆత్మనిర్భరతను ప్రారంభించారు. వ్యవసాయ రంగానికి రూ.35,440 కోట్లతో ఈ రెండు పథకాలను ప్రారంభించారు. వ్యవసాయం, పశుసంవర్ధకం, మత్స్య, ఆహార ప్రాసెసింగ్ రంగాలలో రూ.5,450 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. - మిగతా 2 లో

## వైట్ హౌస్‌కు నోబెల్ కమిటీ కౌంటర్



- చేసిన పనులను పరిశీలించాకే ప్రైజ్ ప్రకటిస్తామని చురకలు
- నోబెల్ శాంతి బహుమతి ప్రకటనపై వైట్ హౌస్ విమర్శ
- ట్రంప్ కు ప్రకటించకపోవడంపై అక్కసు

నోబెల్ శాంతి బహుమతిని ఈ ఏడాదికి వెనెజువెలా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడోకు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఈ బహుమతిపై ఆశలు పెంచుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు నిరాశ తప్పలేదు. ఈ విషయంలో అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ ఓ అడుగు ముందుకు వేసి ట్రంప్ కు శాంతి బహుమతి వచ్చినట్లు 'మిస్టర్ పీస్ ప్రెసిడెంట్' అంటూ ప్రచారం కూడా చేసింది. తీరా నోబెల్ దక్కకపోవడంతో అక్కసు పెంచుకున్న వైట్ హౌస్.. నోబెల్ కమిటీపై విమర్శలు చేసింది. బహుమతి ప్రకటనను రాజకీయం చేశారని ఆరోపించింది. ఈ విమర్శలపై నోబెల్ కమిటీ - మిగతా 2 లో

## ఏపీలో మొట్టమొదటి

# ఏఐ డేటా సెంటర్ కు శంకుస్థాపన

- డేటా సెంటర్ల హబ్ గా విశాఖ
- సిఫీ సంస్థ రూ.1500 కోట్ల భారీ పెట్టుబడి
- వెయ్యి మందికి పైగా ఉద్యోగ అవకాశాలు
- ఏఐ ఆధారిత డేటా సెంటర్‌తో పాటు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్
- గ్లోబల్ డిజిటల్ గేట్‌వేగా మారనున్న విశాఖ
- ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- కూటమి ప్రభుత్వ పాలనలో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయి
- విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి నారా లోకేశ్



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. విశాఖపట్నాన్ని టెక్నాలజీ హబ్‌గా మార్చే ప్రయత్నంలో భాగంగా కీలక ముందడుగు పడింది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం నాడు విశాఖ నగరంలో పర్యటించి, రాష్ట్రంలోనే మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమం విశాఖ భవిష్యత్ ప్రగతికి నాంది పలకనుందని భావిస్తున్నారు.కూటమి ప్రభుత్వ పాలనలో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయి. విశాఖ డేటా సెంటర్ల హబ్ గా రూపుదిద్దుకోనుంది. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి నారా లోకేశ్ - మిగతా 2 లో

## మనదేశంలో స్త్రీకి అత్యున్నత


# విలువలు ఉన్నాయి



- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- విజయవాడలో 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఉపముఖ్యమంత్రి పవన్
- మానసిక పరిపక్వత రావాలంటే పుస్తకాలు చదవాలని వెల్లడి

మన సంస్కృతిలో మహిళలకు ప్రత్యేక స్థానముందని, అలాగే మనదేశంలో స్త్రీలకు అత్యున్నత విలువలు ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. మన దేశంలో మాతృస్వామ్య వ్యవస్థ వర్ధిల్లుతుందని, మహిళలకు ఆది నుంచి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. తను ప్రతి మహిళను దుర్గాదేవిగా భావిస్తానని చెప్పారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఐక్యరాజ్య సమితి పూర్వ సహాయ సెక్రటరీ జనరల్ లక్ష్మీ ముర్డేశ్వర్ - మిగతా 2 లో

## దళితులను రెచ్చగొట్టేందుకు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు



- రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత
- చిత్తూరు జిల్లా దేవళంపేటలో హోంమంత్రి అనిత పర్యటన
- దగ్ధమైన అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించిన మంత్రి
- నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరిక

చిత్తూరు జిల్లా దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు దహనం చేసిన ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ఈ చర్య వెనుక రాజకీయ కుట్ర ఉందని, దళితులను రెచ్చగొట్టేందుకే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. శనివారం దేవళంపేటలో పర్యటించిన మంత్రి, అగ్నికి ఆహుతైన అంబేద్కర్ విగ్రహం ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ, "అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన నిందితులను త్వరలోనే పట్టుకుని కఠినంగా శిక్షిస్తాం. రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే ఓర్వలేక కొందరు కుల, మతాల మధ్య చిచ్చుపెట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యల ద్వారా ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయాలని - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 12 - 10 - 2025

# సంపాదకీయం

## తాలిబన్‌లతో సఖ్యత!



రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులుండరన్న నానుడి దౌత్యానికి కూడా వర్తిస్తుంది. పైకి ఏం చెబుతున్నా, ఇతరేతర ప్రత్యామ్నాయాల సాధ్యాసాధ్యాలను పరిశీలించటమనే ప్రక్రియ దౌత్యంలో నిరంతరం కొనసాగుతుంటుంది. పర్యవసానంగా ఒక్కోసారి అనూహ్య పరిణామాలు కూడా చోటుచేసుకోవచ్చు. తాలిబన్‌ల ఆధ్వర్యంలోని అఫ్గానిస్తాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకీ గురువారం అయిదు రోజుల భారత సందర్శనకు రావటం అటువంటిదే. ఇది దక్షిణ, మధ్య ఆసియా భౌగోళిక రాజకీయాలను ప్రభావితం చేసే పరిణామం. ప్రపంచ దేశాల్లో రష్యా మినహా మరే దేశమూ ఇంతవరకూ అఫ్గాన్ ప్రభుత్వాన్ని లాంఛనంగా గుర్తించలేదు. మన దేశం తొలిసారి ఆ దిశగా అడుగులేస్తున్నది. అమీర్ ఖాన్ రానున్న సందర్భంగా తాలిబన్‌ను ప్రాంతీయ బృందంలోని భాగస్వామిగా గుర్తించటానికి భారత్ సిద్ధపడింది. తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తించటం ఇక లాంఛన ప్రాయం. భద్రతా మండలి ఉగ్రవాదులుగా గుర్తించి ఆంక్షలు విధించిన వారిలో అమీర్ ఖాన్ ఒకరు. దానికింద ఆయన తారసపడితే అరెస్టు చేయాల్సి ఉంటుంది. భారత్ చొరవతో ఈ విషయంలో తాత్కాలికంగా మినహాయింపు లభించింది.తొలిసారి 1996లో అఫ్గాన్ తాలిబన్‌ల వశమైనప్పుడు మనకు ఎన్ని విధాల సమస్య లొచ్చాయో ఎవరూ మరిచిపోరు. సోవియెట్ దురాక్రమణను ప్రతిఘటించి పాలనాధి కారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబన్‌లు అనేకమంది మిలిటెంట్లను కశ్మీర్‌కు తరలించారు. పర్యవసానంగా అక్కడ నెత్తురుటేర్లు పారాయి. కేంద్రంలో వాజ్‌పేయి నాయ కత్వాన తొలి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక 1999లో ఉగ్రవాదులు ఖాట్మండు నుంచి న్యూఢిల్లీ వచ్చే విమానాన్ని హైజాక్ చేసి అఫ్గాన్‌లోని కాందహార్‌కు తరలించారు. ముగ్గురు ఉగ్రవాదుల్ని విడిపించుకున్నారు. ఈ చర్య వెనక నేరుగా తాలిబన్‌లు లేక పోయినా ఉగ్రవాదులు సురక్షితంగా వెళ్లటానికి సహకరించారు. తాలిబన్‌లతో చర్చలు గానీ, గుర్తింపుగానీ ఉండబోదని అప్పట్లో మన దేశం ప్రకటించింది. ఇంటా, బయటా వారు సాగిస్తున్న అరాచకాలను తీవ్రంగా ఖండించేది.ఉగ్రవాదంపై యుద్ధం పేరుతో అమెరికా 2001లో అఫ్గాన్‌ను దురాక్రమించాక ఏర్పడిన ప్రభుత్వాలకు మన దేశం మద్దతుగా నిలిచింది. 2021లో తాలిబన్‌ల పునరాగమనంతో అష్రాఫ్ ఘనీ ప్రభుత్వం పడిపోయేవరకూ మన దేశం పలు అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టింది. రూ. 25,000 కోట్ల వ్యయంతో పార్లమెంటు భవనాన్నీ, సల్మా ఆనకట్టనూ, ఒక జాతీయ రహదారినీ నిర్మించింది. విద్యుదుత్పాదన ప్రాజెక్టులు, విద్య, వైద్యం తదితరాల్లో పాలుపంచుకుంది. ఇవన్నీ తాలిబన్‌లలో సద్భావన కలిగించటంతో పాటు పాకిస్తాన్‌తో వచ్చిన విభేదాలు కూడా వారిని భారత్‌వైపు మొగ్గేలా చేశాయి.పాక్ - అఫ్గాన్ దీర్ఘకాల సంబంధాలూ, ఉజ్బెకిస్తాన్ ద్వారా సన్నిహితం కావటానికి పాక్ చేస్తున్న ప్రయత్నాలూ, చైనా వరస మంతనాలూ మన దేశంలో కూడా పునరాలోచన కలిగించాయి. మనం ముందడుగు వేయనట్టయితే ఏదోనాటికి తాలిబన్ - పాకిస్తాన్ సంబంధాలు మెరుగుపడి, చైనా పలుకుబడి పెరిగి అది మన భద్రతకు ముప్పు కలిగించే అవకాశం కూడా ఉంటుంది. పైగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యూహాత్మకంగా కీలకమైన అఫ్గాన్‌లోని బగ్రాం వైమానిక స్థావరాన్ని తమకు అప్పగించాలని కోరుతున్నారు. ఇది కూడా మన భద్రతను ప్రశ్నార్థకం చేసే పరిణామం. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకోబట్టే తాలిబన్‌లతో సత్సంబంధాలకు మన దేశం సిద్ధపడింది.ఏ దేశానికైనా స్వీయ ప్రయోజనాలు, భద్రత అత్యంత కీలకం. ఆ తర్వాతే మిగిలిన వన్నీ. గత నాలుగేళ్లుగా మన దేశం వేలాది టన్నుల గోధుమలు, వందల టన్నుల మందులు, వ్యాక్సిన్లు, భారీ మొత్తంలో పురుగుమందులు, అత్యవసర సరుకులు పంపింది. ఇటీవల భూకంపం వచ్చినప్పుడు టెంట్లు, మందులు, దుప్పట్లు, జనరేటర్లు అందించింది. కాబూల్‌లో పూర్తిస్థాయి దౌత్య కార్యాలయం కాకపోయినా సాంకేతిక కార్యాలయాన్ని తెరిచింది. తాలిబన్ ప్రభుత్వం ఢిల్లీలో రాయబార కార్యాలయం ప్రారంభించుకోవటానికి అనుమతినిచ్చింది. ఈ అనుకూల వాతావరణంలో అఫ్గాన్‌తో సత్సంబంధాలకు ప్రయత్నించటం అనేక విధాల శుభ పరిణామం.

## దళితులను రెచ్చగొట్టేందుకు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు

**మొదటిపేజీ తరువాయి** - ప్రయత్నిస్తున్నారని ఆమె మండిపడ్డారు.గతంలో జరిగిన డాక్టర్ సుధాకర్, డాక్టర్ అనితా రాణి ఘటనలపై జగన్ ఎందుకు నోరు మెదపడం లేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. సమాజంలో నేరాలకు పాల్పడే వ్యక్తులు రాజకీయ ముసుగు వేసుకుని తిరుగుతున్నారని, అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. ఈ ఘటన వెనుక ఉన్న కుట్రదారులను చట్టం ముందు నిలబెడతామని ఆమె హామీ ఇచ్చారు.

## వైట్ హౌస్‌కు నోబెల్ కమిటీ కౌంటర్

**మొదటిపేజీ తరువాయి** - తాజాగా స్పందించింది."నోబెల్ అవార్డుల ఎంపికకు ముందు అన్నిరకాలుగా పరిశీలన జరుపుతాం. అవార్డు అందుకోవడానికి అన్ని అర్హతలు ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే ఎంపిక చేస్తాం. నోబెల్ ప్రైజ్ కు ఎంపికలో ప్రధానంగా 'అభ్యర్థి చేసిన పనుల' ను పరిగణనలోకి తీసుకుని, ఆల్ఫ్రెడ్ నోబెల్ వీలునామా ప్రకారమే అభ్యర్థులను ఎంపిక చేస్తామని పరోక్షంగా వైట్ హౌస్ కు చురకలు వేసింది.నోబెల్ పీస్ ప్రైజ్ ఎంపికలోనూ ఈ నియమాలనే పాటించామని స్పష్టం చేసింది. ఏటా నోబెల్ శాంతి బహుమతి కోసం తమకు వేలాదిగా దరఖాస్తులు వస్తాయని కమిటీ తెలిపింది. వాటన్నింటినీ పరిశీలించి నిజంగా శాంతి కోసం కృషి చేసిన వారినే బహుమతి కోసం ఎంపిక చేస్తామని, ఇందులో ఇతర అంశాలు ఏవీ ప్రభావం చూపబోవని స్పష్టం చేసింది.

## ప్రత్యేక వేదికలో 41 కుటుంబాలను కలవనున్న విజయ్

**మొదటిపేజీ తరువాయి** - వారి ఇళ్ల వద్ద కాకుండా, ఒక ప్రత్యేక వేదికలో కలవాలని ఆయన నిర్ణయించారు.ఈ నెల 17న విజయ్ వారిని ఒక ప్రత్యేక వేదిక ద్వారా పరామర్శించనున్నారని అధికారులు తెలిపారు. వేదికకు సంబంధించిన వివరాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది.విజయ్ బాధితులను కలిసే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రతను ఏర్పాటు చేయాలని టీవీకే పార్టీ విజ్ఞప్తి చేసింది. అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కరూర్‌లోని వేదిక నుంచి ఒక కిలోమీటరు మేర ప్రజలు ఎవరూ రాకుండా చర్యలు తీసుకోవాలని పార్టీ వర్గాలు కోరాయి. కేవలం బాధిత కుటుంబాలకు మాత్రమే వేదిక వద్దకు ప్రవేశం ఉంటుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి పరిమిత సంఖ్యలో మాత్రమే మీడియాను అనుమతిస్తామని పోలీసులు స్పష్టం చేశారు. తిరుచ్చి విమానాశ్రయం నుంచి కరూర్‌లోని సమావేశ వేదిక వద్దకు విజయ్ చేరుకునే వరకు దారిలో ఎక్కడా జనం గుమికూడకుండా విమానాశ్రయ, ట్రాఫిక్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## ఏఐ హబ్, టీస్క్వేర్‌పై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



**మొదటిపేజీ తరువాయి** - కోసం జైకా ఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వి హబ్ నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని చెప్పారు. వి హబ్‌లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔట్లెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయడంతోపాటుగా వి హబ్ 24 గంటలపాటు పని చేయాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీల్లో భవనాలను పరిశీలించాలని ఆదేశించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఏపీలో మొట్టమొదటి ఏఐ డేటా సెంటర్ కు శంకుస్థాపన



**మొదటిపేజీ తరువాయి** - ఈ దిశగా శరవేగంగా అడుగులు వేస్తున్నారు. అక్టోబర్ 12వ తేదీన విశాఖలో మొట్టమొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాక వల్ల భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకోవడంతో పాటు సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనుంది.రాష్ట్రంలో సాంకేతిక రంగం అభివృద్ధిలో భాగంగా నారా లోకేశ్... నాస్ డాక్ లో నమోదైన దేశ ప్రముఖ డిజిటల్ ఐసీటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ నిర్మించబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయనున్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1,500 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ ను సిఫీ అభివృద్ధి చేయనుంది. తద్వారా వెయ్యిమందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్(%జూూ%) సదుపాయం వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తూ.. ఎడ్జ్ స్థాయిలో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని విస్తరించే అవకాశం కల్పిస్తుంది. భారతదేశంతో పాటు ఆగ్నేయాసియాలోని సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయ్ లాండ్ వంటి దేశాల మధ్య త్వరితగతిన డేటా ప్రాసెసింగ్ చేస్తూ విశాఖ సీఎల్ఎస్ వ్యూహాత్మక ల్యాండింగ్ పాయింట్ గా పనిచేస్తుంది.

## మనదేశంలో స్త్రీకి అత్యున్నత విలువలు ఉన్నాయి



**మొదటిపేజీ తరువాయి** - పురి రచించిన 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు.

**మనదేశంలో స్త్రీకి అత్యున్నత విలువలు ఉన్నాయి**

ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, రచయిత కుప్పిలి పద్మ, ఎమెస్కో విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, మానసిక పరిపక్వత రావాలంటే పుస్తకాలు చదవాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. తను భారతీయ ఆలోచనా విధానం నుంచి వచ్చినవాడినని లెఫ్టిస్ట్, రైటిస్ట్ అనేది కాకుండా సమతుల్యత ముఖ్యమని చెప్పారు. చిన్నప్పటి నుంచి పుస్తకాలు చదవడం అలవాటుగా చేసుకున్నానని చెప్పారు.

**మాలతి క్యారెక్టర్‌లో ధైర్య సాహసాలు :** ఆమె సూర్యుడిని కబళించింది పుస్తకంలో మాలతి అనే క్యారెక్టర్?లో ధైర్య సాహసాలు, మేధస్సు కనిపిస్తాయన్నారు. అలాగే ఈ పుస్తకంలో స్వాతంత్ర్య కాలం నాటి పరిస్థితులు, సంస్కృతి, సంప్రదాయాలు కనిపిస్తాయని గుర్తు చేశారు. జనసేన మహిళా విభాగానికి ఝాన్సీ వీరమహిళగా పేరు పెట్టామని చెప్పారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందని, అవి త్వరలో అమలు కాబోతున్నాయని పవన్ కల్యాణ్ చెప్పారు. పవన్ కల్యాణ్ సాహితీ ప్రియుడు, స్థితప్రజ్ఞుడు, పోరాట యోధుడని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ పుస్తకం సామాజిక, అధ్యాత్మిక కావ్యంగా అభివర్ణించారు. మహిళా సాధికారత ఈనాటిది కాదని పురాణకాలం నుంచి ఉందని అన్నారు."మానసిక పరిపక్వత రావాలంటే పుస్తకాలు చదవాలి. ఏ విషయంలోనైనా సమతుల్యత పాటించాలి. నా ఆలోచనలను ఇతరులతో పంచుకుంటా. ఒక్కో పుస్తకం చదువుతుంటే ఎన్నో అంశాలు నేర్చుకుంటాం. సాధించదల చుకుంటే పట్టుదల అవసరం. భారతీయ ఆలోచనా విధానం నుంచి వచ్చినవాణ్ని. ఆమె సూర్యుడిని కబళించింది పుస్తకంలో మాలతి క్యారెక్టర్ చదివా. మాలతి క్యారెక్టర్‌లో ధైర్య సాహసాలు, మేధస్సు కనిపిస్తాయి. భారతీయ స్వాతంత్ర్యం , ఆనాటి సంస్కృతి, సంప్రదాయాలు పుస్తకంలో కనిపిస్తాయి. మనదేశంలో స్త్రీకి అత్యున్నత విలువలు ఉన్నాయి. జనసేన మహిళా విభాగానికి ఝాన్సీ వీరమహిళగా పేరు పెట్టాం. మా అమ్మ వంటగది నుంచే ప్రపంచాన్ని చూసింది. ఆధునిక భారతీయ మహిళా శక్తికి ప్రతీక ఈ పుస్తకం."

## రైతుల ముఖంలో ఆనందం చూడడమే మా లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి** - రూ.815 కోట్ల విలువైన అదనపు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.'వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చాం. ఈ చారిత్రాత్మక రోజున దేశ స్వావలంబన, రైతుల సంక్షేమం కోసం రెండు కొత్త పథకాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఇవి కోట్లాది మంది రైతుల జీవితాలను మార్చనున్నాయి. మేం ఏ పథకం ప్రారంభించినా పేదలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నాం. రైతుల ముఖాల్లో ఆనందం చూడాలనేదే మా మొదటి ప్రాధాన్యత. రైతులకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించాయి. వాటి అభివృద్ధిని పూర్తిగా మరిచిపోయాయి. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించాయి. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రాజెక్టులను అమలు చేస్తోంది. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకొస్తున్నాం' అని ప్రధాని మోదీ తెలిపారు.

**వ్యవసాయంపై సరైన దృక్పథం లేదు : మోదీ**

గత ప్రభుత్వానికి వ్యవసాయ పట్ల సరైన దృక్పథం లేకపోవడం వల్లే బలహీనపడిందని కాంగ్రెస్?పై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. 'వ్యవసాయం ఎప్పుడూ మన అభివృద్ధి ప్రయాణంలో కీలకమైన భాగంగా ఉంది. కాలం మారుతున్న కొద్దీ వ్యవసాయానికి ప్రభుత్వ మద్దతు లభించడం చాలా ముఖ్యం. దురదృష్టవశాత్తు గత ప్రభుత్వాలు వ్యవసాయాన్ని విస్మరించాయి. వారి వద్ద దిశా నిర్దేశం లేదు. వ్యవసాయ శాఖలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ విభాగాలు తమదైన రీతిలో పని చేశాయి. ఫలితంగా వ్యవసాయ రంగం క్రమంగా బలహీనపడటానికి దారితీసింది. 21వ శతాబ్దపు భారత్ వేగవంతమైన అభివృద్ధి సాధించాలంటే వ్యవసాయ రంగంలో సంస్కరణలు తప్పనిసరి. ఇది 2014లో ప్రారంభమైంది. పూర్వ ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణిని మార్చి, విత్తనం నుంచి మార్కెట్ వరకు అనేక సంస్కరణలు అమలు చేశాం. ఈ మార్పుల ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి' అని అన్నారు. గత 11 ఏళ్లలో వ్యవసాయ ఎగుమతులు, ఉత్పత్తి భారీగా పెరిగాయని ప్రధాని మోదీ వివరించారు. 'ధాన్యం ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులు పెరిగింది. పండ్లు, కూరగాయల ఉత్పత్తి 64 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా పెరిగింది. ఇవాళ భారత్ ప్రపంచంలో పాలు ఉత్పత్తిలో నంబర్ వన్, చేపల ఉత్పత్తిలో రెండో స్థానం, తేనె ఉత్పత్తి 2014తో పోలిస్తే రెండింతలు పెరిగింది. గుడ్ల ఉత్పత్తి కూడా రెండింతలైంది. ఈ కాలంలో ఆరు పెద్ద ఎరువుల కర్మాగారాలు ఏర్పాటు అయ్యాయి. రైతులకు 250 మిలియన్లకు పైగా సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. సూక్ష్మ నీటిపారుదల సౌక ర్యాలు 100 లక్షల హెక్టార్లకు చేరాయి. పీఎం పంట బీమా పథకం ద్వారా రైతులకు రూ. 2 లక్షల కోట్లకు పైగా బీమా క్లెయిమ్స్ అందా యి. ఇది చిన్న విషయం కాదు' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు



**మొదటిపేజీ తరువాయి** - గోదావరి జలాలను తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ఇటీవల కర్ణాటకకు వెళ్లిన రేవంత్ రెడ్డి, అక్కడి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌తో ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు అంశంపై ఎందుకు మాట్లాడలేదని హరీశ్ రావు నిలదీశారు. "ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుతుందన్న కనీస సోయి రేవంత్ రెడ్డికి లేదు. సొంత పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక ప్రభుత్వంతో రాహుల్ గాంధీ ద్వారా ఒక్క ఫోన్ కూడా చేయించలేని స్థితిలో ఆయన ఉన్నారు" అని విమర్శించారు. ఢిల్లీకి బ్యాగులు మోయడమే కాకుండా, రాష్ట్ర బాగోగులను కూడా పట్టించుకోవాలని హితవు పలికారు.పొరుగు రాష్ట్రాల నీటి వినియోగంపై హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. "ఏపీ 463 టీఎంసీలు, కర్ణాటక 112 టీఎంసీలు, మహారాష్ట్ర 74 టీఎంసీల నీటిని ఆపుకుంటే మన పరిస్థితి ఏంటి? కింద గోదావరి, పైన కృష్ణా నీళ్లు వాళ్లు తీసుకుపోతే మన బతుకులు ఏం కావాలి?" అని ఆయన ప్రశ్నించారు.తరచూ తనను తాను 'నల్లమల బిడ్డ' అని చెప్పుకునే రేవంత్ రెడ్డి, నల్లమలను ఆనుకుని ప్రవహించే కృష్ణా నదికి, మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరుగుతుంటే ఎందుకు స్పందించడం లేదని హరీశ్ రావు మండిపడ్డారు. "నువ్వు నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా? పులి అయితే గర్జించేవాడివి. పిల్లివి, ఎలుకవు కాబట్టే మౌనంగా ఉన్నావు" అంటూ తీవ్ర పదజాలంతో విమర్శలు గుప్పించారు.

## బీహార్‌లో భారీ ప్లాన్‌తో బరిలోకి ఒవైసీ ఎంఐఎం పార్టీ!



**మొదటిపేజీ తరువాయి** - ఆసక్తిని రేకెత్తిస్తోంది.గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఐదు రెట్లు ఎక్కువ స్థానాల్లో పోటీకి దిగుతున్నామని ఎంఐఎం బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ శనివారం వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ (ఇండియా కూటమి) కూటములకు ప్రత్యామ్నాయంగా మూడో రాజకీయ శక్తిగా ఎదగడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. "మా ఉనికిని ఇటు ఎన్డీఏ, అటు మహాఘట్‌బంధన్ గుర్తించేలా చేస్తాం. మా బలాన్ని తక్కువ అంచనా వేయలేరు" అని ఆయన అన్నారు.పొత్తు కోసం ఆర్జేడీ అధినేతలు లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్‌లకు తాను లేఖ రాసినా వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదని అఖ్తరుల్ ఇమాన్ తెలిపారు. "వారి నుంచి స్పందన లేనప్పుడు, మా పార్టీ బలాన్ని విస్తరించుకోవడానికి మేము అన్ని విధాలా ప్రయత్నించాలి. ఇప్పటికే కొన్ని భావసారూప్యత కలిగిన పార్టీలతో మూడో ఫ్రంట్ ఏర్పాటు విషయమై చర్చిస్తున్నాం. మరికొన్ని రోజుల్లో దీనిపై పూర్తి స్పష్టత వస్తుంది" అని ఆయన వివరించారు.2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఐదు స్థానాల్లో గెలిచి అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే, ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు ఆర్జేడీలో చేరడంతో ప్రస్తుతం అఖ్తరుల్ ఇమాన్ మాత్రమే పార్టీ ఏకైక శాసనసభ్యుడిగా కొనసాగుతున్నారు. బీహార్‌లో 17 శాతానికి పైగా ఉన్న ముస్లిం జనాభానే లక్ష్యంగా చేసుకుని ఎంఐఎం తమ వ్యూహాలకు పదును పెడుతోంది. ఇటీవల పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా సీమాంచల్ ప్రాంతంలో పర్యటించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు.బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎంఐఎం పోటీతో సెక్యులర్ ఓట్లు చీలి బీజేపీకి లాభం చేకూరుతుందని విపక్షాలు ఆరోపిస్తుండగా, తమ పార్టీ ఏ కూటమికి 'బీ-టీమ్' కాదని ఎంఐఎం నేతలు స్పష్టం చేస్తున్నారు.

## ప్రధాని మోదీని కలిసిన రామ్ చరణ్, ఉపాసన... ఎందుకంటే...!

**ఆర్చరీ లీగ్‌పై ప్రత్యేక చర్చ**

**కొత్తగా ప్రారంభించిన ఆర్చరీ లీగ్ విజయంపై చర్చ**

**విలువిద్యను దేశవ్యాప్తంగా ప్రోత్సహించడమే లక్ష్యం**

**లీగ్‌లో ఆరు రాష్ట్రాల జట్లు పాల్గొన్నాయి**

**భేటీకి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్**





టాలీవుడ్ అగ్రహీరో, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఆయన అర్ధాంగి ఉపాసన కొణిదెల శనివారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇటీవల తాను ప్రారంభించిన ఆర్చరీ (విలువిద్య) లీగ్ విజయవంతమైన నేపథ్యంలో ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు రామ్ చరణ్ తన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి.ఈ సమావేశంలో, భారతదేశంలో విలువిద్యకు పూర్వ వైభవం తీసుకువచ్చే లక్ష్యంతో ప్రారంభించిన ఆర్చరీ లీగ్ గురించి ప్రధాని మోదీకి వివరించినట్లు తెలుస్తోంది. దేశంలో ఈ క్రీడను మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడం, యువతను ప్రోత్సహించడం వంటి అంశాలపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ప్రధానితో చరణ్, ఉపాసన దంపతులు ఎంతో ఉత్సాహంగా మాట్లాడుతున్న దృశ్యాలు ఫొటోలలో కనిపించాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ధనుస్సు చేతబట్టారు.భారత్‌లో ఐపీఎల్, ప్రో కబడ్డీ లీగ్‌ల తరహాలోనే విలువిద్య కోసం ప్రత్యేకంగా 2025లో తొలిసారిగా ఆర్చరీ లీగ్‌ను ఢిల్లీలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ, తమిళనాడు, ఝార?ండ్, మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్ సహా మొత్తం ఆరు రాష్ట్రాల జట్లు పోటీపడ్డాయి. దేశీయ క్రీడలను ప్రోత్సహించేందుకు రామ్ చరణ్ ముందుకు రావడం, ఈ లీగ్‌కు విశేష ఆదరణ లభించడం గమనార్హం. ఈ లీగ్ విజయం గురించి ప్రధాని దృష్టికి తీసుకెళ్లడం ద్వారా ఈ క్రీడకు జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభిస్తుందని పలువురు భావిస్తున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక



# మాగంటి కీ మద్దతుగా బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతోంది

:- అభ్యర్థి మాగంటి సునీత



**తెలంగాణ సేన న్యూస్:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్ డివిజన్, నవీన్‌నగర్ బస్తీలలో మాగంటి సునీత గారికి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ప్రచారం వేగంగా కొనసాగుతోంది. పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలపై అవగాహన కల్పిస్తున్నారు.బస్తీవాసులు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఇప్పటి వరకు అమలు చేయలేదని వారు ఆరోపిస్తున్నారు. రేపు జరగబోయే ఎన్నికల్లో తమ ఓటు 'దేవుడు లాంటి కెసిఆర్‌కే వేస్తామని చెప్పారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సోనక్క, లింగం, డనియల్,పార్టీ సీనియర్ నాయకులు మాణిక్యం,తదితరులు పాల్గొన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ, అక్టోబర్ 11 (తెలంగాణ సేన)** : వేములవాడ పట్టణంలో జరిగిన చింతపంటి వారి వివాహ వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజం,శంకర్, కొట్టె మహేష్, గుడిసె దేవరాజు తదితరులు పాల్గొన్నారు.ం

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అయిత సత్యనారాయణ



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మహాలక్ష్మి వెంచర్ లో ఆర్యవైశ్య మహాసభ నాయకులు కాశీనాథ్ శారద దంపతులు నూతన గృహ ప్రవేశ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా మణిదీప నివాసిని పూజా కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ మాట్లాడుతూ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మణిద్వీప నివాసిని పూజా నిర్వహించడం అభినందనీయం అని ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు.

# వేములవాడలో కొండచిలువలను బంధించిన స్నేక్ క్యాచర్..

## కొండచిలువలను పట్టి దూర ప్రాంతంలో వదిలిన జగదీష్‌ను సన్మానించిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి




**వేములవాడ, అక్టోబర్ 11 (తెలంగాణ సేన) :** ?వేములవాడ పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వాగుల నుంచి కొండచిలువలు జనావాసాల్లోకి వచ్చాయి.ముఖ్యంగా బైపాస్ రోడ్డు,శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయ సమీపంలో ఈ కొండచిలువలు తిరుగుతుండటంతో స్థానికులు,భక్తులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.?ప్రజల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన స్థానిక స్నేక్ క్యాచర్ మాదాసు జగదీష్ తన చాకచక్యం, అనుభవంతో ఆ కొండచిలువలను సురక్షితంగా పట్టుకున్నారు. ఎటువంటి హాని జరగకుండా వాటిని దూర ప్రాంతంలోని అడవిలో వదిలిపెట్టి, పట్టణ ప్రజలకు ఉపశమనం కలిగించారు..మాదాసు జగదీష్ సాహసం,సకాలంలో స్పందించి ప్రజల భయాన్ని పోగొట్టిన తీరును స్థానిక ఏఎస్పీ శేషాద్రి రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాదాసు జగదీష్‌ను తన కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ప్రకృతి విపత్తుల సమయంలో అడవి జంతువులు జనావాసాల్లోకి రావడం సహజమని, వాటిని హింసించకుండా పట్టుకుని సురక్షితంగా అడవిలో వదిలిపెట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రి రెడ్డి పేర్కొన్నారు. భయపడకుండా, వన్యప్రాణులకు హాని తలపెట్టకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. మాదాసు జగదీష్ సేవలను స్థానిక ప్రజలు కొనియాడారు.

# ఇందిరమ్మ ఇళ్లు - ప్రజల కల సాకారం







**మేడిపల్లి, అక్టోబర్ 11 (తెలంగాణ సేన)** :మేడిపల్లి మండలం కాచారం గ్రామానికి చెందిన బర్ల సాయమ్మ ఇందిరమ్మ ఇల్లు ను శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం, గృహరహితులకు ఆశ్రయం, ఆర్థిక బలం, గౌరవమైన జీవనానికి నాంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి కుటుంబం సొంత గృహంతో సంతోషంగా ముందుకు సాగాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ప్రజలతో ఉందిని విప్ తెలిపారు.

# హుజురాబాద్ లోని డీజేఎఫ్ (డెమోక్రటిక్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవం





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి 11:** హుజురాబాద్ లోని డీజేఎఫ్ (డెమోక్రటిక్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవం పురస్కరించుకొని సందర్భంగా హుజురాబాద్ సివిల్ ఆసుపత్రిలో గర్భిణీలకు, రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ నాయకులు, సభ్యులు పాల్గొని రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "డీజేఎఫ్ సంస్థ సామాజిక సేవకు ప్రాధాన్యతనిస్తూ, అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా సమాజంలో మానవతా విలువలను పెంపొందించడమే మా లక్ష్యం" అన్నారు. కార్యక్రమంలో డీజేఎఫ్ యూనియన్ నాయకులు పల్లె సతీష్, మట్టెల సంపత్,మొలుగు వంశీ,మిట్టపల్లి సురేందర్ ,గోడిశాల రమేష్,ముషం రమేష్,చింతిరెడ్డి సందీప్ రెడ్డి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదు

– కొట్టాల యాదగిరి ముదిరాజ్



**తెలంగాణసేన :** స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగ నియామకాల్లో కలిసిరాని రాజకీయ పార్టీలకు పుట్టగతులు ఉండవని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ హెచ్చరించారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టులను అడ్డం పెట్టుకొని 42 శాతం రిజర్వేషన్ అడ్డుకున్న వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీల జీవితాలతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధిని అడ్డుకుంటున్న రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రాజకీయ రిజర్వేషన్ తో పాటు విద్య, ఉద్యోగ నియామకాల బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆరు నెలలవుతుందని గుర్తు చేశారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదం పొందినప్పటికీ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉండడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాత%శీ% రిజర్వేషన్ అమలు కోసం జీవో నెంబర్ 9 తేగా, రాజకీయ పార్టీల అండతో కొన్ని దుష్టశక్తులు అడ్డుకున్నట్లు విమర్శించారు. అయితే రాష్ట్రపతి, గవర్నర్ వద్ద ఉన్న పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నించకపోవడం తగదని నిలదీస్తూ వారిపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు ఎన్నికలు నిర్వహించవద్దని, ఇందుకోసం ప్రజలను చైతన్యం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరేష్, న్యాయవాది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రేపటి నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం నుండి రాజన్న దర్శనం..

## వేములవాడ రాజన్న దర్శనాల్లో తాత్కాలిక మార్పులు

## అభివృద్ధి పనుల దృష్ట్యా భక్తులకు తాత్కాలిక ఏర్పాట్లు





**వేములవాడ, అక్టోబర్ 11 (తెలంగాణ సేన) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ రాజన్న ఆలయంలో ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల కారణంగా భక్తుల దర్శనాల్లో, సేవల్లో తాత్కాలిక మార్పులు చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈవో రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు..

**రేపటి నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో దర్శనం..**

ఈ అభివృద్ధి పనుల నేపథ్యంలో, భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించేందుకు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. నేటి (11-10-2025) శనివారం నుండే శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం నుండి దర్శనాలు ప్రారంభమయ్యాయి..

**నిత్య కైంకర్యాలు యథావిధిగా..**

ఆదివారం నుండి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి జరిగే నిత్య కైంకర్యాలు మాత్రం యథావిధిగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడతాయని ఈవో స్పష్టం చేశారు..ఆలయ అభివృద్ధిలో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయానికి భక్తులు, ప్రజలు సహకరించి, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం నుండి రాజన్న దర్శనం చేసుకోవాలని దేవస్థానం అధికారులు కోరారు..

# రాష్ట్ర జనాభాలో 56.36 శాతమున్న బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సమంజసం



**వేములవాడ, అక్టోబర్ 11 (తెలంగాణ సేన) :** ప్రభుత్వం ఇకనైన అఖిలపక్షంతో కలిసి చట్టబద్ధమైన రిజర్వేషన్ల అమలుకు కేంద్రాన్ని ఒప్పించి,రాజ్యాంగ బద్దంగా షెడ్యూల్ 9లో చేర్పించుటకు కృషి చేయాలని విజ్ఞప్తి బీసీల రిజర్వేషన్ల అమల్లో పార్టీల నేతలు ఒకరిపై ఒకరు బురద చల్లు కోకుండా, సమిష్టిగా, సమన్వయంతో,సమాలోచనలతో,కేంద్రంపై ఒత్తిడి పెంచి ఢిల్లీని దిగ్బంధించాలి ఎన్నికల ప్రక్రియ నిలిపివేతకు కోర్టు స్టే ఇవ్వడం దురదృష్టకరం కోర్టుల ద్వార రిజర్వేషన్ల అమలుకు న్యాయ పోరాటం,కేంద్రంతో రాజకీయ పోరాటం చేస్తూనే ఉండాలి. రాష్ట్ర జనాభాలో 56.36 శాతమున్న బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడంలో ఎందుకు వెనుకంజ వేస్తున్నారు!బీసీల ఓట్లు కావాలెగాని రిజర్వేషన్లు ఇవ్వరా! హైకోర్టు తీర్పు బీసీ వర్గాలకు నిరాశ నిస్పృహ కల్గించింది!జనాభా దామాషా ప్రకారం బీసీలకు దక్కాల్సిన వాట,కోటపై నిరంతరం బీసీ పోరాటం కొనసాగుతుంది!! కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ,ప్రభుత్వం ఇకనైన అఖిలపక్షంతో,కలిసి చట్టబద్ధమైన,శాస్త్రీయమైన రిజర్వేషన్లు అమలుకు కేంద్రంతో రాజకీయ పోరాటం చేయాలని ,కేంద్రాన్ని రాష్ట్రపతిని, గవర్నర్ ను ఒప్పించి ,రాజ్యాంగ బద్దంగా షెడ్యూల్ 9లో చేర్పించుటకు కృషి చేయాలని,బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమల్లో వివిధ రాజకీయ పార్టీల నేతలు ఒకరిపై ఒకరు బురద చల్లు కోకుండ, సమిష్టిగా,సమన్వయంతో,సమాలోచనలతో,కేంద్రంపై ఒత్తిడి పెంచి అవసరమైతే బీసీలతో,అఖిలపక్షంతో ఢిల్లీని దిగ్బంధించైన రిజర్వేషన్లు సాధించాలని కొండ దేవయ్య అన్నారు.ఎన్నికల ప్రక్రియ నిలిపివేతకు కోర్టు స్టే ఇవ్వడం దురదృష్టకరమని, తమిళనాడులో రిజర్వేషన్లు సాధించేంత వరకు ఎన్నికలు జరుపలేదని,తమిళనాడు తరహాలోనే ముందుకెళ్లాలని దేవయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.56.36 శాతం ఉన్న బీసీల కు జనాభా దామాషా ప్రకారం వాటా,కోటా లభించేంతవరకు బీసీలు ఐకమత్యం తో పోరాడుతూనే ఉంటామన్నారు.

పొలాస నరేందర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ,బీసీలు ఎదుగుదల చెందకుండా,బీసీ వ్యతిరేకులు నాటి నుండి నేటి వరకు కుట్రలు పన్నుతున్నారని,1990లో బిందేశ్వరి ప్రసాద్ మండల్ కమీషన్ రిపోర్టు మేరకు దేశవ్యాప్తంగా బీసీలు 52 శాతం ఉన్నారన్న నివేదికను నాటి ప్రధాని విపి. సింగ్ కు సమర్పించగా,కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో బీసీలకు 27 ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ 1990లో జీఓ తీస్తే,బీసీ వ్యతిరేకులు కోర్టులను ఆశ్రయించగా,1992 లో అమలయ్యేనని,%ఖజ=% ప్రభుత్వంలో 396 జీవో ద్వార 2018 లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే,కోర్టు ద్వార బీసీ వ్యతిరేకులు రద్దు చేయించారని,నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జీవో 9 ద్వార 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేసి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించిన సమయంలో,బీసీ వ్యతిరేకులు హైకోర్టు ద్వార ఎన్నికల నిలిపివేత చేయించారని నరేందర్ మండి పడ్డారు.బీసీ వ్యతిరేకులకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతామనీ నరేందర్ అన్నారు. సమావేశంలో బీసీ సాధికారిత సంఘం జిల్లా నేతలు సిహెచ్.రామస్వామి గౌడ్,కుంభం రవీందర్, చేను హెలపతి, ఏట్టెం సాయి కృష్ణ, ఎంద్రాల నాగరాజు,ముద్రకోల నర్సయ్య,ముద్రాకోల గణేష్,ఆన్నారపు దేవయ్య,కె.రాములు తదితరులు పాల్గొన్నారు.

# సిరిగిరి రమేష్ హత్య కేసులో నిందితుడు చిర్రం రవి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు




**వేములవాడ, అక్టోబర్ 11 (తెలంగాణ సేన) :** సిరిగిరి రమేష్ తో చందుర్తిలో గల భూమిని ఎస్సి కార్పొరేషన్ లోన్ పై పెట్రోల్ బంక్ నిమిత్తం చిర్రం రవి.సిరిగిరి రమేష్ కు రిజిస్ట్రేషన్ చేసినాడు,కానీ పెట్రోల్ బంక్ ఇవ్వలేదు తిరిగి భూమిని రిజిస్ట్రేషన్ కూడా చెయ్యలేదు,ఈ భూమి నాదే అంటూ ఎవ్వరికైనా అమ్ముదామని ప్రయత్నాలు మొదలు పెట్టాడు ఇట్టి విషయం తెలుసుకున్న చిర్రం రవి తన భూమి తనకు దక్కాలంటే సిరిగిరి రమేష్ ను అంతం చెయ్యాలని నిర్ణయించుకొని ఎద్దండి వెంకటేష్, మరియు అలా వంశీ లు కలిసిపథకం ప్రకారం తేదీ 19-09-2025 రోజున రాత్రి అందాజ 08:00 గంటల సమయంలో పెద్దూరు సబ్ స్టేషన్ సమీపంలో కారు ఆపి, కారులో నిద్రిస్తున్న సిరిగిరి రమేష్ ను,అలా వంశీ కదలకుండా గట్టిగా కాళ్లు పట్టుకొని ఉండగా,చిర్రం రవి కారు వెనక సీట్లో కూర్చొని సిరిగిరి రమేష్ ను కదలకుండా గట్టిగా పట్టుకోగా, డ్రైవర్ సీట్ లో కూర్చున్న ఏద్దండి వెంకటేశు వారితో తెచ్చుకున్న కత్తితో సిరిగిరి రమేష్ గొంతులో,చాతిపై పలు మార్లు పొడిచి హత్య చేసినారు. తర్వాత సిరిగిరి రమేష్ చనిపోయడని నిర్ధారించుకొని ఎద్దండి వెంకటేష్ శవాన్ని కారులో తీసుకువచ్చి వేములవాడ లోని నంది కమాన్ సమీపంలో గల రమేష్ యొక్క నందీశ్వర టౌన్ షిప్ వెంచర్ లో కారు వదిలిపెట్టి పారిపోయారు మరియు రవి తనకు తెలిసినటువంటి వారి వారితో సిరిగిరి రమేష్ వద్ద చాలా ఫ్లాట్లు మధ్యవర్తిగా ఉండి కొనిపించినాడు సిరిగిరి రమేష్ అందులో చాలా ఫ్లాట్లను డబుల్ రిజిస్ట్రేషన్ చేసినాడు. అట్టి ఫ్లాట్ల గురించి కూడా ఇద్దరి మధ్యలో గొడవలు ఉన్నాయి. ఈరోజు చిర్రం రవి ని పట్టుకొని రిమాండ్ కు తరలించడ%శీ% జరిగింది.ఇట్టి కేసులో నిందితులైన ఏద్దండి వెంకటేష్ మరియు అలా వంశీ లను గతంలో రిమాండ్ కు తరలించడం జరిగినది.నేరస్తుని పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్సై రామ్మోహన్ మరియు సిబ్బంది తిరుపతి, సమియుద్దిన్, రాజకుమార్,పాష,గోపాల్ రివార్డుతో అభినందించడం జరిగింది...

# రాజన్న ఆలయం నుండి ఉత్సవ మూర్తులను భీమేశ్వర స్వామి ఆలయం వరకు పల్లకి సేవలో ఊరేగింపుగా తీసుకువచ్చిన ఆలయ అధికారులు, అర్చకులు...

## పాల్గొన్న వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్









**వేములవాడ, అక్టోబర్ 11 (తెలంగాణ సేన) :**వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధం ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో లాంచనంగా ఆర్జిత సేవలు ప్రారంభించడం జరిగింది.నిత్యాన్నదాన సత్రం పై అంతస్తులో నేటి నుండి నిత్య కళ్యాణం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కోడెమొక్కును ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అనంతరం భీమేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# ఇద్దరు చిన్నారులు బావిలో పడి మృతి..




**కొత్తగూడ తెలంగాణ సేన. :** మహబుబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎంచగూడెంలో విషాదం చోటుచేసుకుంది. దసరా పండగ గ్రామానికి చెందిన ఇటికాల నర్సయ్య స్వాతి దంపతుల కుమారుడు రితిక్, నర్సయ్య సోదరి అనిత శ్రీనివాస్ దంపతుల కుమారుడు జతిన్ అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. కుటుంబ సభ్యులు అందరు వారి బంధువులు చనిపోవడంతో వేరే గ్రామానికి వెళ్లారు. వీరు ఇద్దరు ఇంటివద్ద ఉన్నారు. ఇంటి పక్కనేఉన్న వ్యవసాయ బావి వద్ద బహిర్భూమి కి వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందారు. బావి వద్ద చెప్పులు బట్టలు ఉండడంతో గ్రామస్తులు వెతకడంతో ఇటికాల రితిక్ అనే బాలుడి మృతదేహం లభ్యమైంది. సంఘటన స్థలానికి చేరుకున్న కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగి గ్రామస్తుల సహాయం తో మరో బాలుడు జతిన్ మృతదేహం కూడా లభ్యమైంది. ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ద్విచక్రవాహనం చోరీ చేసిన దొంగల అరెస్టు



**తెలంగాణ సేన అక్టోబర్ 11( బాసర ప్రతినిధి ) :** నిర్మల్ జిల్లా :-బాసర మండలం శారద నగర్ కాలనీకి చెందిన పలారం గంగాధర్ ద్విచక్రవాహనం దొంగలించిన ఇద్దరు దొంగలను బాసర పోలీసులు పట్టుకున్నారు. స్థానికుల కథనం ప్రకారం..గంగాధర్ ఎప్పటిలాగే ఇంటి వద్ద ద్విచక్రవాహనాన్ని పార్కింగ్ చేశారు. ఇంతలో గుర్తుతెలియని ఇద్దరు దొంగలు ఇంటి లోపలికి చొరబడి పార్కింగ్ చేసిన బైకును ఎత్తుకొని పారిపోయారు. బాధితుడు బాసర పోలీసులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన పోలీసులు నిందితులను పట్టుకొని వారి వద్ద ఉన్న ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని పలారం గంగాధర్ కు అప్పగించారు. చాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకున్న పోలీసులకు కాలనీవాసుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# పోలీస్ అక్క భద్రతకే కాదు, భవిష్యత్తుకూ తోడుగా పోలీస్ అక్కలు...

### సెలవులనుండి వచ్చిన కేజీబీవీవిద్యార్థులతో కలిసి ఒక రోజు గడిపిన పోలీస్ అక్క టీమ్స్

### విద్యార్థుల సమస్యలు దగ్గరుండి తెలుసుకున్న పోలీస్ అక్కలు



**ముధోల్:అక్టోబర్ 11:తెలంగాణ సేన న్యూస్ :** జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తన వినూత్న ఆలోచనల మేరకు రూపొందిన "పోలీస్ అక్క" కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం రాత్రి అన్ని పోలీస్ అక్క టీమ్‌లు తమ తమ స్టేషన్ పరిధిలోని కేజీబీవీపాఠశాలల్లో దసరా సెలవుల నుండి వచ్చిన పిల్లలతో కలిసి 24 గంటలు స్కూల్ లోనే గడపడం జరిగింది.

**ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీసులు...**

పాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేసి, రాత్రి అక్కడే బస చేశారు. పిల్లలతో మమేకమై స్నేహపూర్వకంగా సమయం గడిపారు

మహిళల భద్రత, చట్టాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై గురించి చెప్పడం జరిగింది. చదువుపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా మోటివేషన్ అందించారు. వారి సమస్యలు, భవిష్యత్తు ఆశయాల గురించి క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు వారితో కలిసి చిరునవ్వులు పంచుతూ, మానవత్వాన్ని చాటారు. ఉదయమే యోగ మరియు ఫిజికల్ ఎక్సర్సైజ్ లు నేర్పించటం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ.."విద్యార్థుల హృదయాల్లో భద్రతా భావనను బలపరిచే లక్ష్యంతో 'పోలీస్ అక్క' కార్యక్రమాన్ని ప్రారంభించాము. చిన్నారులతో




నేరుగా సమయం గడిపే ఈ కార్యాచరణ ద్వారా, వారు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి తెలుసుకునే అవకాశం కలుగుతోంది. దీని ఫలితంగా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం




పెరుగుతుంది, అలాగే వారిలో ఉండే భయభ్రాంతులు, అభద్రతా భావం క్రమంగా తొలగిపోతుంది" అని పేర్కొన్నారు.

# దళారుల వ్యవస్థకు అడ్డుకట్ట ఎప్పుడు..?

### సోయా పంట ను కొనుగోలు లో

### ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వేసుకుంటున్న రైతులు

**ముధోల్:అక్టోబర్ 11:తెలంగాణ సేన న్యూస్.:** ముధోల్:మండల కేంద్రమైన ముధోల్ లో ప్రతి ఏటా లాగే నేటి సంవత్సరం సైతం ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేని దళారుల దంధా ప్రారంభమైంది. భూసార్ దుకాణాల పేరిట ప్రారంభమైన దంధా రైతులను దోచుకుంటూ లాబార్జనే చేసుకోవాలని ఉద్దేశంతో మధ్యవర్తి దంధా మొదలు పెట్టారు.చేతికొచ్చిన సోయా పంటను నిరంతరం కురుస్తున్న భారీ వర్షాలతో ఎండపెట్టడానికి కనీస సమయం దొరకడం లేదు.ఐతే ఎలాంటి అనుమతులు లేని దళారులు తేమ శాతంతో పంటను కొనుగోలు చేస్తూ కనీస మద్దతు ధర ఇవ్వక వారికి ఇష్టమొచ్చిన ధరను ఇస్తూ రైతులను ముంచేస్తున్నారు.వారు తీసుకున్న ధాన్యాన్నీ మాత్రం ఒకే ఎంత తేమ శాతం ఉన్న ఒకే దగ్గర గుమ్మి గూడిస్తున్నారు.తక్కువ ధాన్యం ఉన్న రైతుకు తప్పక డబ్బులు కావాల్సి ఉంటుంది దీంట్లో కూడా వారిని విడిచిపెట్టకుండా ప్రతి వేయి రూపాయలకు 20 చొప్పున కట్ చేసుకుని ఇస్తున్నారు. అంతే



కాకుండా ప్రతి క్వింటాలుకు 2 కిలోల చొప్పున ధాన్యం కోత కోస్తూ రైతులను నట్టేట ముంచెత్తుతున్నారు. నేటి సంవత్సరం రైతులకు సరైన దిగుబడి రాక ఆందోళనలో ఉంటే చిన్న ,సన్న కారు,కౌలు రైతులకు మద్దతు ధర ఇవ్వకపోతే వారికి తీరని నష్టమే!ఇప్పటికే రైతులు పంటకు వాడే ఔషధాలను చేతిలో డబ్బులు లేక కొనడంతో వాటికి వడ్డీలు కట్టే పరిస్థితి నెలకొంది.రాబోయే పంటకు పెట్టుబడి లేకపోవడతో చిన్న ,సన్న కారు,కౌలు రైతులకు మద్దతు ధర ఇవ్వకపోతే వారి ధాన్యాన్ని ఎవరికి అమ్ముకోక దిక్కు తోచక దళారులను ఆశ్రయిస్తున్నారు. తక్కువ ధాన్యం ఉన్న రైతుకు తప్పక డబ్బులు కావాల్సి ఉంటుంది దీంట్లో కూడా వారిని విడిచిపెట్టకుండా ప్రతి వేయి రూపాయలకు 20 చొప్పున కట్ చేసుకుని ఇస్తున్నారు.ధాన్యాన్ని అమ్మిన రైతు డబ్బులు అడిగితే ఎంతో కోపంతో మాట్లాడుతున్నారు. నేటి సంవత్సరం రైతులకు సరైన దిగుబడి రాక ఆందోళనలో ఉంటే చిన్న ,సన్న వీరు దళారుల వద్ద ధాన్యాన్ని అమ్మడంతో సరైన ధర ఇవ్వకపోవడం ఇచ్చే డబ్బుల్లో పన్ను తీసుకున్నట్లు డబ్బులు కట్ చేసుకుని ఇవ్వడం సరైంది కాదని వాపోతున్నారు.అధికారులు దళారుల దంధాకు అడ్డుకట్ట వేయకపోతే రైతులు నష్టాల పాలవడం ఖాయం.రైతుల అవస్థలను గుర్తించి త్వరితగతిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేలా కృషి చేయాలని రైతులు వేడుకుంటున్నారు.ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతులకు రానున్న పంటలకు ప్రభుత్వం తొందరలో పెట్టుబడి సహాయం అందిస్తే ఎంతో కొంత ఊరట లభిస్తుంది.

## మద్యం దుకాణాల్లో చోరీపడ్డ దొంగలను పట్టుకున్న పోలీసులు




**ముధోల్:11అక్టోబర్(తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్:మండల కేంద్రమైన ముధోల్ తోపాటు తానూర్ మండలాల్లో మద్యం దుకాణాల్లో వరుస దొంగతనాలకు పాల్పడిన దుండగులను పట్టుకున్నట్లు బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ తెలిపారు. శనివారం బైంసా పట్టణంలోని ఎస్ డి పి ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం తాడ్ బిలోలి కి చెందిన వినోద్, నవీన్, దిలీప్, రోహిత్, రోహన్ తో పాటు మరొక స్నేహితుడితో కలసి మద్యం దొంగలించినట్లు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ముధోల్ ,తానూర్ మద్యం దుకాణంలో రూ. 2లక్ష ల 50వేలు,రూ. 80వేలను దొంగతనం చేశారన్నారు. మద్యం బాటిల్లను నిజామాబాద్ లోని రెంజల్ గ్రామంలోని బెల్టు షాపుల్లో విక్రయించినట్లు పేర్కొన్నారు. ముధోల్,తానూర్ ఎస్సైను బి ట్ల పెర్సిస్, జుబేర్ పోలీసు సిబ్బందిచే దొంగలను పట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ సమాజంలో సీఐ మల్లేష్, ఎస్సైలు బిట్ల పెర్సెస్, జుబేర్ తోపాటు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

### వైభవోపేతంగా దుబ్బాకలో బొడ్రాయి అమ్మవారి ప్రతిష్ఠాపన మహోత్సవంలో

### - బీ,ఆర్,ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్

**తెలంగాణ సేన న్యూస్ :** దుబ్బాక నియోజకవర్గం లో ప్రధాన గ్రామదేవతగా పూజించబడుతున్న శ్రీశ్రీశ్రీ బొడ్రాయి అమ్మవారి (నాభిశిల, భూలక్ష్మి) ప్రతిష్ఠాపన మహోత్సవం. ఘనంగా, వైభవోపేతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని, వివిధ ఆగమవిధానాల ప్రకారం, సంప్రదాయ మంత్రోచ్ఛారణల నడుమ ఆలయ ప్రాంగణం నిండి భక్తి రసమయమైంది.ఉదయం 11:21 గంటలకు శుభ ధనుర్లగ్నంలో అమ్మవారి యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన విశిష్ట పూజా కార్యక్రమాల మధ్య జరిగింది. వేద స్వస్తి, గవ్యాంత పూజలు, పీఠపూజ, రత్నన్యాసం, ధాతున్యాసం వంటి ప్రాచీన క్రియాకలాపాలు నిర్వహించబడ్డాయి, ఇవి గ్రామ ప్రజలకు అత్యంత పవిత్రమైన అనుభవాన్ని ఇచ్చాయి.ఈ సందర్భంగా, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్%ొ



### గాయపడిన శునకానికి నీళ్లు తాగించి కాపాడిన బైంసా ఎస్ఐ

### మానవత్వానికి మన్ననలు




**బైంసా, అక్టోబర్ 11:తెలంగాణ సేన న్యూస్.** నిర్మల్ జిల్లా: బైంసా పట్టణంలోని జాతీయ రహదారిపై మానవత్వాన్ని మనసుకు హత్తుకునే విధంగా ప్రదర్శించిన ఘటన చోటుచేసుకుంది. రహదారి పక్కన గాయపడిన శునకాన్ని గమనించిన బైంసా రూరల్ ఎస్ఐ సుప్రియ, వెంటనే వాహనాన్ని ఆపి ఆ శునక స్థితిని పరిశీలించారు. దెబ్బ తగిలి దాహంతో ఉన్నదని గుర్తించి, వెంటనే దగ్గరలోని దుకాణం నుండి నీళ్ల బాటిల్ తెచ్చి దాహం తీర్చారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఆర్‌సీ చైర్మన్ రాథోడ్ గణపతి కూడా అక్కడే ఉండి సహకరించారు. ఇద్దరూ శునకాన్ని రోడ్డుపై నుండి సురక్షితంగా పక్కకు తరలించి ప్రాణం కాపాడారు. వారి ఈ మానవతా సేవకు స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## చీకటి జగపతిరావు చిత్రపటానికి నివాళులు అర్పించిన టీజీఐడీసీ చైర్మెన్ మువ్వా

**తెలంగాణ సేన ఇంచార్జ్ అరుణ్ ప్రశాంత్ సత్తుపల్లి** :చింతలపూడి: చింతకాయల కొత్తగూడెం గ్రామం లో చీకటి జగపతిరావు గారు ఇటీవల మరణించగా, వారి చిత్రపటానికి టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మరియు మువ్వా గారి అభిమానులు పాల్గొనడం జరిగినది.



## జగదేవపూర్ బీజేపీ జడ్పీటీసీ రేసులో కొట్టాల సౌజన్య మల్లేష్



**తెలంగాణ సేన :** రానున్న ఎన్నికలలో జగదేవపూర్ జడ్పిటిసి బిజెపి అభ్యర్థిగా పోటీ చేయనున్నట్టు జగదేవపూర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కొట్టాల మల్లేష్ అన్నారు,శనివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొట్టాల మల్లేష్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ గత ఎంపీ ఎన్నికల్లో భారీ మెజార్టీ రావడానికి కృషి చేయడం జరిగిందని, అధినాయకత్వం అండతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసిగా పోటీ చేయాలని సంకల్పంతో ఉన్నామని బీసీ మహిళ రిజర్వేషన్ కారణంగా మా సతీమణి కొట్టాల సౌజన్య జడ్పిటిసి గా పోటీ చేయడం జరుగుతుందని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్న మాకు మీ మద్దతు కావాలని అందరూ మీ అమూల్యమైన ఓటు మాకు వేసి గెలిపించాలని కోరుకుంటు, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు.

## ఐపీఎస్ అధికారి ఆత్మహత్యపై

### సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరపాలి...!

### కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య..



**డోర్నకల్,తెలంగాణ సేన ప్రతినిధి :** కుల వివక్ష అవమానానికి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని ఇది ముమ్మాటికి అగ్రకుల లు చేయించిన హత్య అని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు. మరిపెడ మండల కేంద్రంలో బాణాల ఎల్లయ్య అధ్యక్షతన కెవిపిఎస్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జిన్నా లచ్చయ్య పాల్గొని మాట్లాడుతూ.. ఒక ఐపీఎస్ ఆఫీసర్ స్థాయిలో దళితుడికి ఇంత అవమానం జరిగితే ఆ రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అని ఆయన వెల్లడించారు. దేశంలో నేడు ఆర్ఎస్ఎస్ బిజెపి మనువాద సిద్ధాంతం పేరుతో సమాజాన్ని విషతుల్యం చేస్తున్నారని దీనిని ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.ఐపీఎస్ అధికారి మృతి పట్ల సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ చేసి తక్షణమే దోషులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనువాద సిద్ధాంతంతో ముందుకు సాగాలని చూస్తున్న పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.ఈ సమావేశంలో నాగరాజ్, వెంకటేష్,నవీన్,శ్రీనివాస్, వెంకన్న ,మైసయ్య, తదితరులు ఉన్నారు.

## ఎస్ జి ఎఫ్ జోనల్ టోర్నమెంట్



**ఘట్కేసర్,తెలంగాణ సేన న్యూస్:** ఎస్ జి ఎఫ్ 69 వ జోనల్ లెవెల్ టోర్నమెంట్ ఔషాపూర్ లోని సెయింట్ పాల్స్ హై స్కూల్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి అతిథిగా ఘట్కేసర్ ఎంఈఓ శ్రీధర్ సెక్రెటరీ శ్రీరాములు, కొర్రెల పి ఈ టి శివరాం,శ్రీ సాయి వాణి స్కూల్ %ూ జు ౧%మల్లేష్ విద్య జ్యోతి భాస్కర్ ఎస్ టి పాల్స్ కరెస్పాండెంట్ శ్రవణ్ కుమార్ రెడ్డి, ఎస్ టి పాల్స్ ప్రిన్సిపల్ సుశీలసింగ్ పాల్గొన్నారు.

## ఘనంగా అయిలినేని శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** వరంగల్ జిల్లా జిల్లా నర్సంపేట పట్టణంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వ్యవస్థాపకులు, జాతీయ చైర్మన్ శ్రీ అయిలినేని శ్రీనివాస్ రావు గారి జన్మదిన వేడుకలను శుక్రవారం జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, మద్దెల శ్యామ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ హాజరై సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, మద్దెల శ్యామ్ కుమార్, నర్సంపేట డివిజన్ సెక్రటరీ కడారి సురేష్, నర్సంపేట పట్టణ వైస్ చైర్మన్ నూనె రంజిత్ కుమార్, నర్సంపేట మండల కౌన్సిల్ మెంబర్స్ మారపాక రమేష్, వంగలపూడి శ్రీనివాస్ లు అయిలినేని శ్రీనివాస్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సీజన్ 6 గ్రాండ్ ఫినాలే




**నిర్మల్:అక్టోబర్ 11:తెలంగాణ సేన న్యూస్ :** ఆదిలాబాద్ జోన్: నారాయణ గ్రూపు ఆఫ్ స్కూల్స్ మాస్టర్ ఒరేటార్ కాంటెస్ట్ సీజన్ 6 గ్రాండ్ ఫినాలేను విజయవంతంగా నిర్వహించారు.నిర్మల్ పట్టణంలోనీ తన్వి ఫంక్షన్ హాల్లో శనివారం జరిగిన కార్యక్రమానికి ఏ జి యం ప్రసాద్, ప్రిన్సిపాల్స్ ,కో ఆర్డినేటర్స్ ,ఆర్ అండ్ డి హెడ్స్,ఇతర ప్రముఖులు హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఏ జి యం ప్రసాద్ మాట్లాడుతూ ఎం ఓ సి ప్రధాన నినాదం విద్యార్థుల్లో ప్రభావవంతమైన కమ్యూనికేషన్స్ ,నైపుణ్యాలు,విమర్శనాత్మక ఆలోచన విశ్వాసాన్ని పెంపొందించడం జరుగుతుంది అన్నారు.పోటీ సమయంలో విద్యార్థులు అసాధారణమైన వక్తృత్వ నైపుణ్యాలు, చర్చా నైపుణ్యం ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించారు.ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఒకరి అనుభవాలనుండి ఒకరు నేర్చుకోవడానికి పోటీ అభ్యాస వాతావరణాన్ని అందించింది.ఈ ఈవెంట్ ను గొప్పగా విజయవంతం చేసినందుకు అతిథులకు, తల్లిదండ్రులకు, పాల్గొన్న వారికి యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకమైన గమనికతో ముగిసింది విద్యార్థులు తమ నైపుణ్యాలను ,మెరుగుపరుచుకోవడం , భవిష్యత్తు నాయకులుగా ఎదగడం కొనసాగించాలని ప్రేరేపించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు,బోధన సిబ్బంది,సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం




**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** పట్టణం లోని విజ్ డమ్ పాఠశాల హాస్టల్ బాలబాలికలకు "స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్" ఆధ్వర్యంలో " అంతర్జాతీయ బాలికల దినోత్సవం, అక్టోబర్-11" సందర్బంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్ జావిద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు "బెజ్జంకి ప్రభాకర్" మాట్లాడుచు ఆడపిల్లలు దయిర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. ప్రతీ రోజు ఏదో ఒక మూల ఆడపిల్లలపై అఘాయిత్యాలు నిత్య కృత్యం గా జరుగడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలు సమస్యలు వచ్చినప్పుడు ఎదిరించే స్థాయికి ఎదగాలని, అలాగే సమస్యలు చెప్పుకుంటేనే పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు.ఆడపిల్లలకు ప్రత్యేకంగా చట్టాలు రూపొందించ బడ్డాయని, బాలల చట్టాల పైన అవగాహన పెంచుకొని సమస్యలు పరిష్కరించు కోవాలని కోరినారు.బాల్య వివాహాల నిషేధ చట్టం, ఫోక్సో (లైంగిక వేధింపుల) చట్టం. బాలల న్యాయ చట్టం మొదలు తదితర చట్టాలు ప్రత్యేకంగా రూపొందించ బడ్డాయని తెలియజేశారు. ఆడపిల్లలు ఎప్పుడు ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురయినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్-1098 మరియు పోలీస్-100 టోల్ ఫ్రీ నంబర్స్ కి ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి రక్షణ పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హాస్టల్ బాలబాలికలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన నారాయణ్ రావు పాటిల్



**బైంసా, అక్టోబర్ 11 :తెలంగాణ సేన న్యూస్.** : బైంసా టౌన్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెడ్ డాక్టర్ కాశినాథ్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఏమ్మెల్యే భోస్లె నారాయణ్ రావు పాటిల్ ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, మాజీ ఎంపీపీ చంద్రకాంత్, అట్టల్ దేవిదాస్, ముధోల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగారెడ్డి, శ్రీకాంత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

### – పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన ఎన్ఎస్ యుఐ నాయకులు



**ముధోల్:11అక్టోబర్(తెలంగాణసేన న్యూస్) :** విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముధోల్ నియోజకవర్గ ఎన్ఎస్ యు ఐ నాయకులు శశిధర్ కుమార్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను నిజామాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లి ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై వివరిస్తున్నామని తెలియజేస్తున్నారు. గత కొన్నేళ్లుగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ప్రత్యేక దృష్టి సారించాలని ఆయనను కోరారు.

## ఘనంగా ముగిసిన అఖండ హరినామ సప్తాహం



**తెలంగాణ సేన అక్టోబర్ 11 ( బాసర ) :** నిర్మల్ జిల్లా :- బాసరలోని మహారాష్ట్ర పర్దేకర్ భవనంలో వారం రోజుల అఖండ హరినామ సప్తాహం శనివారం రోజు ఘనంగా ముగిసింది .బ్రహ్మముహూర్తాన స్వామి వారికి కాఖడహారతితో పాటు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పర్భని జిల్లా కు చెందిన యోగేష్ మహారాజ్ భక్తులను ఉద్దేశించి ప్రవచనాలు చేశారు.ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని పేర్కొన్నారు.దైవ నామస్మరణ చేస్తే భగవంతునికి ప్రీతి పాత్రులవుతా రన్నారు.గ్రామంలోని ప్రతి ఒక్కరు భక్తి సన్మార్గంలో నడవాలని సూచించారు.ప్రతి సంవత్సరం బాసరలో అఖండహరినామ సప్తాహం నిర్వహించడం వలన ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావనలతో పాటు క్రమశిక్షణ,జీవన వి ధానంలో మార్పు వచ్చి, వ్యవసనాలకు, దురలవట్లకు దూరంగా ఉండటా నికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.

## దుబ్బాక పద్మశాలి సంఘం అధ్యక్షులు జిందం గాలయ్య తమ్ముడు కుమారుడి వివాహా మహోత్సవానికి హాజరైన బీ,ఆర్,ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీకగౌడ్



**తెలంగాణ సేన న్యూస్** :దుబ్బాకలో సాయికృష్ణ - శ్రీసమత వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ అక్క వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.ఈ వివాహ మహోత్సవానికి రాజకీయ నాయకులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 12 - 10 - 2025

# రాజధానిలో బ్రాండెడ్ వాటర్ బాటిల్స్

**ఒక లీటర్ ధర రూ.1000**

**డ్రింకింగ్ వాటర్ బాటిల్స్‌తో వేలాది**

**కోట్ల రూపాయల వ్యాపారం**

**నగరాన్ని ఏలుతున్న బ్రాండెడ్ వాటర్ బాటిల్ సరుకు**

**లీటరు వాటర్ బాటిల్ ఖరీదు రూ.లక్ష**

నీరు జీవకోటికి ఒక దివ్యమైన ఔషధం. నీరు లేనిదే జీవకోటి లేదు. మనిషి చేసే ప్రతి పనికీ నీరు అనేది నిత్య అవసరంగా మారిపోయింది. ప్రయాణ సమయంలో షాపులో వాటర్ బాటిల్ తీసుకొనిదే ప్రయాణం ముందుకు సాగదు. ఒకప్పుడు దాహం వేస్తే అక్కడ దొరికే నీటినే తాగేవాళ్లం. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. ప్రజలు ఆడంబరమైన జీవితానికి అలవాటు పడిపోయి వారి జేబులను గుల్ల చేసుకుంటున్నారు.నీటిని ప్యాకెట్లు, బాటిళ్ల రూపంలో నింపి, విక్రయించి వేలాది కోట్ల రూపాయలను కొందరు వ్యాపారవేత్తలు గడిస్తున్నారు. హైదరాబాద్ అంటేనే విలాసాల నగరంగా పేరు గడిస్తోంది. నగరంలోని కొన్ని వర్గాలు ఖరీదైన బ్రాండెడ్ నీరు తాగేందుకు ఇష్టపడుతున్నారు. నేటి రోజుల్లో ఈ తరహా జీవనశైలి పెరుగుతోంది. ఇటీవలి ఓ వేడుకలో ప్రముఖ హీరో ఓ ఖరీదైన బ్రాండెడ్ నీటిని తాగుతూ కనిపించడంతో క్షణాల్లో ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్?గా మారింది. వీటిని చూసిన వారు సెలబ్రెటీల్లా తాము కూడా అదే వాటర్‌ను తాగాలని నిర్ణయించుకున్నారు. ఆర్థికంగా కొంత ఖర్చు చేసే స్థాయి ఉన్నవారు సైతం బ్రాండెడ్ నీటినే తాగేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. అందుకు అనుగుణంగా కొన్ని అంతర్జాతీయ బ్రాండ్లు సైతం కొన్ని మాల్స్‌లో దర్శనమిస్తున్నాయి.ప్రీమియం బ్రాండ్ల వాటర బాటిల్ రూ.1000 : సాధారణంగా బయట షాపుల్లో లీటర్ వాటర్ బాటిల్ ధర రూ.20 ఉంటుంది. అదే అర లీటర్ వాటర్ బాటిల్ ధర రూ.10గా ఉంటుంది. అదే ఫ్లైవర్డ్ వాటర్ లేదా స్పార్క్లింగ్? వాటర్ లాంటి ప్రీమియం బ్రాండ్ ధర అయితే రూ.100 వరకు ఉంటుంది. అలాగే కొన్ని ప్రముఖ హొటళ్లు, రెస్టారెంట్లలో బ్రాండెడ్ మినరల్ వాటర్ బాటిల్ ధర రూ.200 వరకు విక్రయిస్తున్నారు. అదే అత్యంత




ప్రీమియం బ్రాండ్ల ధరలు లీటరు రూ.1000 వరకు కూడా అమ్ముతున్నారు. ఇంకా మరికొన్ని చోట్ల వేలల్లో కాదు రూ.లక్ష వరకు పలికే వాటర్ బాటిల్స్ కూడా లభిస్తున్నాయి.ఆరావళి పర్వత శ్రేణి నీరు : ఈ వాటర్ బాటిల్స్‌లో నేచురల్?, ఆల్కలైన్ పేరుతో కొన్ని మార్కెట్‌లో లభిస్తున్నాయి. మంచు కొండల నుంచి నీటిని సేకరించామని కంపెనీలు పేర్కొంటున్నాయి. అలాగే ఆరావళి పర్వత శ్రేణులు నుంచి సేకరించిన నీరు లేదా అరుదైన నేచురల్ స్ప్రింగ్స్ లేదా ఐస్‌బెర్గ్?ల నుంచి సేకరించినట్లు కంపెనీలు పేర్కొంటున్నాయి. మినరల్ రిచ్ పేరుతో ఈ బ్రాండ్లు మార్కెట్‌లో ఎక్కువగా కనిపిస్తున్నాయి.250 మి.లీ. వాటర్ బాటిల్ రూ.240 : ఆల్కలైన్ నీటిలో కాల్షియం, మెగ్నీషియం, బై కార్బనేట్ వంటి ఖనిజాలు ఉంటాయి. హైదరాబాద్‌లోని కొందరు వేడుకల్లో అతిథులకు ఈ బ్రాండ్ల నీటితో ఆహ్వానం పలుకుతూ వారిని ఆనందింపజేస్తున్నారు. ఇందులో ఓ బ్రాండ్ వాటర్ 250 మి.లీ.ల సీసీ రూ.240 పలుకుతోంది. ఒక్క నీటి సీసా ధర ఇంత మొత్తం పలకడానికి అందులో ఆయా కంపెనీలు యాడ్ చేసే మినరల్స్ వంటి వాటి వల్ల ఆ ధర పలుకుతుంది. ఫైనల్?గా పొదుపుగా నీటిని వాడుకుంటే అది మన భవిష్యత్తు తరాల ప్రాణాలను నిలుపుతుంది.

# నకిలీ మద్యం కేసు నిందితుడు జనార్దనరావు అరెస్ట్

**రహస్య ప్రదేశంలో విచారణ**

**ఆఫ్రికా నుంచి ముంబయికి, అక్కడి నుంచి గన్నవరానికి రాక**

**విమానాశ్రయంలో మాటువేసి పట్టుకున్న ఎక్సైజ్ బృందాలు**

రాష్ట్రంలో సంచలనం రేపిన నకిలీ మద్యం కేసులో మొదటి నిందితుడు జనార్దనరావును అబ్కారీశాఖ అధికారులు నేడు కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. ములకలచెరువు పరిధిలోని న్యాయస్థానంలో ప్రవేశపెడతారా లేదా విజయవాడ ఎక్సైజ్ న్యాయస్థానంలో హాజరుపరుస్తారా అనేది తేలాల్సి ఉంది. నకిలీ మద్యం తయారీ వెనుక ఎవరున్నారు ఇప్పటిదాకా ఎంతమేర సరఫరా చేశారనే విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.అన్నమయ్య జిల్లా ములకలచెరువు, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో వెలుగు చూసిన నకిలీ మద్యం తయారీ కేంద్రాల నిర్వాహకుడు రెండు కేసుల్లో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దనరావును అబ్కారీ శాఖ అధికాలులు ఎట్టకేలకు ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. నకిలీ మద్యం తయారీ వ్యవహారం బయటపడేనాటికే ఆఫ్రికాలో ఉన్న జనార్దనరావు తొలుత ముంబయికి, అక్కడి నుంచి గన్నవరానికి చేరుకున్నారు.

**నకిలీ మద్యం కేసు నిందితుడు జనార్దనరావు అరెస్ట్- రహస్య ప్రదేశంలో విచారణ**

అతను వస్తాడనే ముందస్తు సమాచారంతో అప్పటికే అబ్కారీ బృందాలు మాటు వేశాయి. జనార్దనరావు విమానాశ్రయం నుంచి బయటకు రాగానే అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం అక్కడి నుంచి నేరుగా రహస్య ప్రదేశానికి తరలించాయి. అక్కడే ఆయన్ను విచారిస్తున్నాయి. ఆయన నోరు విప్పితే నకిలీ దందాలో సూత్రధార ప్రమేయం వెలుగులోకి వచ్చే అవకాశముంది.జనార్దనరావు పక్కా ప్రణాళిక ప్రకారమే లొంగిపోవటానికి వచ్చినట్లు అర్థం అవుతోంది. గత నెల 24న దక్షిణాఫ్రికా వెళ్లిన ఆయన ఈ నెల 5నే అక్కడి నుంచి తిరిగి రావాల్సి ఉంది. ఈలోగా నకిలీ మద్యం దందా వెలుగుచూడటంతో భారత్ రాకుండా ఆగిపోయారు. కేసుతో తనకెలాంటి సంబంధమూ లేదంటూ ఆఫ్రికా నుంచే వీడియో విడుదల చేశారు. ముందస్తుగా కొందరితో మాట్లాడుకుని అన్ని సెట్ చేసుకుని తీరిగ్గా భారత్‌కు వచ్చారు. గన్నవరం విమానాశ్రయంలో అబ్కారీ అధికారులు అదుపులోకి తీసుకున్నప్పుడు కూడా ఆయనలో ఏ మాత్రం ఆందోళన, భయమనేది, కనిపించలేదు. పైగా అధికారులు ముందే మీడియాతో మాట్లాడుతూ ఈ కేసుతో తనకు ఎటువంటి సంబంధం లేదని, కావాలనే ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

**దూరం కిలోమీటరు లోపే- ఎక్సైజ్ శాఖ ఏం చేస్తోంది?**

జనార్దనరావు నోరు విప్పితే నకిలీ మద్యం దందా ద్వారా కూడబెట్టిన అక్రమార్జనలో ఎవరెవరికి వాటాలు ఇచ్చారు ప్రధాన సూత్రధారులు ఎవరు నాయకులు, ఎక్సైజ్ అధికారుల ప్రమేయం ఎంత అనేటువంటి విషయాలు బటయటకు రానున్నాయి. అబ్కారీశాఖ ఉన్నతాధికారుల బృందం ఆ దిశగా విచారణకు సిద్ధమైంది. ఇప్పటికే ములకలచెరువులో నమోదైన కేసులో 24 మందిని, విజయవాడలో నమోదైన కేసులో 12 మందిని నిందితులుగా చేర్చారు. ఇబ్రహీంపట్నంలో దొరికిన నకిలీ సరకుకు సంబంధించి జనార్దనరావు సోదరుడు జగన్మోహనరావును పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి విచారించినా కీలక విషయాలేవీ బయటకు రాలేదు. ఇబ్రహీంపట్నం వచ్చిన మద్యాన్ని సీసాల్లోకి నింపి విక్రయించానని మాత్రమే జగన్మోహనరావు చెప్పారు. ఇక నకిలీ



లేబుళ్లు సరఫరా చేసిన రవి కూడా, వాటిని ఎవరి ఆదేశాలపై, ఎక్కడ తయారు చేశారనే ప్రశ్నలకు నోరు విప్పడం లేదని తెలిసింది. మరోవైపు ములకలచెరువుకేసులో సురేంద్ర నాయుడుకు చెందిన ఆంధ్ర వైన్స్‌లో పనిచేస్తున్న చైతన్య బాబు, పెట్ బాటిల్స్ విక్రయించిన విజయవాడకు చెందిన శ్రీనివాస్ రెడ్డినీ, నిందితులుగా చేర్చారు. టీడీపీ సస్పెన్షన్ వేటు వేసిన జయచంద్రారెడ్డి ఎస్కార్ట్ వాహన డ్రైవర్ అష్రఫ్‌నూ అదుపులోకి తీసుకున్న పోలీసులు తంబళ్లపల్లె కోర్టులో హాజరు పరిచే అవకాశం ఉంది.


# విశాఖలో రూ. 87,520 కోట్ల పెట్టుబడితో రైడెన్ డేటా సెంటర్

**విశాఖలో దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్**

**గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ప్రతిపాదనకు ఆమోదం**

**రూ.1.27 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం**

**మంత్రిమండలి నిర్ణయాలను వెల్లడించిన పార్థసారథి**



రాష్ట్ర సాఫ్ట్‌వేర్ రంగ గతిని మార్చే కీలక నిర్ణయానికి మంత్రిమండలి పచ్చజెండా ఊపింది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖలో దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌కు ఆమోదం తెలిపింది. తద్వారా విశాఖ ఏఐ స్మార్ట్‌సిటీగా రూపాంతరం చెందనుంది. దీని ద్వారా మొత్తం రూ.1,27,181 కోట్ల విలువైన ప్రాజెక్టులు, 78,771 మంది ఉద్యోగాల కల్పన ప్రతిపాదనలను ఆమోదిస్తూ మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది.మంత్రి మండలి నిర్ణయాలు: సీఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన మంత్రివర్గ సమావేశం వివరాలను మంత్రి కొలుసు పార్థసారథి విలేకర్లకు వెల్లడించారు. విశాఖలో దాదాపు 480 ఎకరాల్లో రూ.87,520 కోట్ల పెట్టుబడితో (పూర్తి ఈక్విటీ) రైడెన్ డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. జిల్లాలోని తర్లువాడ, అదవివరం, అచ్యుతాపురం పరిధిలో మూడు అతి పెద్ద డేటా సెంటర్లు రానున్నాయి. ఇందుకు అవసరమైన భూమిని గూగుల్ సంస్థే ఏపీఐఐసీ నుంచి కొనుగోలు చేయనుంది. ఈ డేటా సెంటర్‌కు సింగపూర్ లేదా వారికి అనువైన ఇతర ప్రాంతాల నుంచి సముద్రగర్భం ద్వారా కేబుల్ ఏర్పాటు చేయనున్నారు. ఈ కేబుల్ కారణంగా మరిన్ని డేటా సెంటర్లు విశాఖలో ఏర్పాటయ్యే అవకాశాలున్నాయి.విశాఖ ఉక్కు కర్మాగారం ఈపీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలు రూ.753.29 కోట్లు, రాబోయే రెండేళ్లలో సంస్థ వినియోగించే విద్యుత్‌కయ్యే ఛార్జీలతో కలిపి రూ.2,400 కోట్లను రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్)లో ఈక్విటీ కింద పెట్టుబడిగా పెట్టే ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ మొత్తాన్ని పదేళ్ల తర్వాత 7 శాతం నాన్ క్యుములేటివ్ రిడీమబుల్ ప్రిఫరెన్షియల్ వాటా మూలధనంగా మార్చుకునేందుకు ఈపీడీసీఎల్‌కు ప్రభుత్వం అనుమతించింది.విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే నిర్వహించేందుకే ఈ నిర్ణయం. వైఎస్సార్సీపీ హయాంలో పాలకులు ప్రధాని మోదీతో చాలా సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు ప్రజల్లో భావన కల్పించినప్పటికీ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాదనే భరోసా మాత్రం ఇవ్వలేదు. ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ జరగదని చెప్పినా, విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నా సరే వైఎస్సార్సీపీ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.4 గ్రేడ్లుగా పంచాయతీల విభజన: గ్రామ పంచాయతీల పునర్నిర్మాణం, పునర్వర్గీకరణ ప్రతిపాదనను మంత్రి మండలి ఆమోదించింది. పంచాయతీ ఉద్యోగులకు చాలా ఏళ్లుగా పదోన్నతుల ఛానల్ లేదు. ఇప్పుడు దానిపై నిర్ణయం తీసుకోవడం 48 ఏళ్ల తర్వాత జరుగుతున్న అతి పెద్ద సంస్కరణ. మొత్తం 7,244 గ్రామ పంచాయతీ క్లస్టర్లను రద్దు చేసి మొత్తం 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లుగా పరిగణిస్తారు. జనాభా, ఆదాయం ఆధారంగా వీటిని నాలుగు గ్రేడ్‌లు- స్పెషల్ గ్రేడ్ (రూర్బన్), గ్రేడ్-1, 2, 3 పంచాయతీలుగా వీటిని విభజిస్తారు. దీని వల్ల వివిధ కేంద్ర పథకాల నిధుల్ని ఎక్కువగా తెచ్చుకుని అభివృద్ధి చేసుకునే అవకాశముంటుంది. ఇకపై పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ అభివృద్ధి అధికారులుగా వ్యవహరిస్తారు.గిరిజనులకు 50 శాతం భాగస్వామ్యం: దీని ప్రకారం గిరిజనుల భూముల్ని ప్రైవేటు వారికి ఇవ్వరు. ఆ ప్రాంతాలు ఎక్కువగా పర్యాటకానికి అనుకూలం కావడంతో అక్కడి భూముల్లో గిరిజనులకు 50 శాతం భాగస్వామ్యమిచ్చి ప్రభుత్వం హొటళ్లు, రిసార్ట్‌లు అభివృద్ధి చేసి వాటిని అద్దెకు ఇస్తుంది. అద్దెకు ఇచ్చినా ఓనర్‌షిప్ బదలాయింపు ఇచ్చినట్లు కాదు. గిరిజన చట్టానికి లోబడే ఉంటుంది. ఇది మంత్రివర్గం ముందుకొచ్చిన ప్రతిపాదన కాదు. కేవలం ఒక ఆలోచన మాత్రమే. స్వయంకృషితో ఎదిగిన ఒక గిరిజన వ్యక్తి తనకున్న 13 ఎకరాల్లో రిసార్ట్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చారు. ఆయనకు అన్ని విధాలుగా సహకరించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయ ప్రాంతంలో రూ.212 కోట్లతో రాజ్‌భవన్ నిర్మాణ ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతి గుర్తింపును బలోపేతం చేయడానికి, రాజధానిలో ప్రభుత్వ కార్యకలాపాలను మరింత సుస్థిరంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుంది. అమరావతిలో ఒక్కొక్కటి 6.5 ఎకరాల విస్తీర్ణంలో, 10 వేల మంది సామర్థ్యంతో నాలుగు కన్వెన్షన్ సెంటర్ల ఏర్పాటుకు సీఆర్‌డీఏ చేసిన ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసింది.ప్రకాశం జిల్లా దొనకొండలో రూ.1,200 కోట్ల పెట్టుబడితో 371 ఎకరాల్లో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ఏర్పాటు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. దీని ద్వారా 1,400 మంది ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఎకరా రూ.7.73 లక్షల చొప్పున కేటాయించారు. సంస్థ ఏర్పాటుకు మొత్తం 1,200 ఎకరాలు అవసరం కాగా మిగతా 819 ఎకరాలు రైతుల నుంచి సేకరించిన మొత్తానికే అందించనున్నారు. అక్కడే 145 ఎకరాల్లో టౌన్‌షిప్‌ను ఏర్పాటు చేయనున్నారు. 2028 అక్టోబర్ 2028 నాటికి ఉత్పత్తి ప్రారంభించనుంది.

**సర్వతోముఖాభివృద్ధి దిశగా ఏపీ:** టైర్-2 నగరాలకు ఐటీ రంగ పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోని ఇతర నగరాలతో పోటీ పడేలా పెట్టుబడులు ఆహ్వానించే లక్ష్యంతో మధ్యతరహా సంస్థలకు భూముల కేటాయింపు విధానానికి సంబంధించి రాష్ట్ర ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్ హబ్స్ లిఫ్ట్ పాలసీలో సవరణలు చేశాం. ఈ ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదించింది. అక్కడ పెట్టుబడులు పెట్టే సంస్థలకు 0.5 ఎకరాల నుంచి 4 ఎకరాల వరకు భూమి కేటాయిస్తాం. తర్వాత 12 నెలల్లో ఆ సంస్థ నిర్మాణాలు ప్రారంభించాలి. మరో 12 నెలల్లో 500 మందికి ఉద్యోగాలు కల్పించాలి. వీటితో పాటు రూ.430 కోట్ల పెట్టుబడితో అనంతపురం జిల్లా టేకులోడులో ఏరో స్పేస్ ఆటోమేటివ్ కాంపొనెంట్ తయారు చేయడానికి రేమండ్ జేకే మెయినీ ప్రెసిషన్ టెక్నాలజీకి ఎకరా 45.95 లక్షల చొప్పున 25 ఎకరాలు కేటాయించే ప్రతిపాదనకు ఆమోదం. 2027 మే నాటికి సంస్థ వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించనుంది. రూ.510 కోట్ల పెట్టుబడితో అనంతపురంలో రేమండ్ జేకే మెయినీ గ్లోబల్ ఏరో స్పేస్ లిమిటెడ్ ఏరో స్పేస్ కాంపొనెంట్‌ను ఇక్కడ ఏర్పాటు చేయనుంది. 1,400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఎకరా రూ.37.72 లక్షలకు 75.5 ఎకరాలు కేటాయింపు. ఇది 2027 మే నాటికి వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించనుంది.విజయవాడ మల్లవల్లి పారిశ్రామిక పార్కులోని 7.48 ఎకరాల కోర్ ప్రాసెసింగ్ సెంటర్‌ను లులు సంస్థకు చెందిన ఫెయిర్ ఎక్స్‌పోర్ట్స్‌కు 66 ఏళ్లకు లీజుకు కేటాయించే ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఏడాదికి రూ.50 లక్షలకు లీజుకు ఐదేళ్లకోసారి 5 శాతం పెంపు. విశాఖ బీచ్ రోడ్డులో 13.74 ఎకరాల్లో మెగా షాపింగ్ మాల్ ఏర్పాటుకు లులు ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సవరించిన అద్దె నిబంధనలకు ఆమోదం పొందింది. వార్షిక లీజు అద్దె రూ.7.08 కోట్లుగా నిర్ణయం.అయితే పదేళ్లకోసారి 10 శాతం పెంపు ఉండనుంది. రూ.1,066 కోట్ల ఈ ప్రాజెక్టుతో 500 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రూ.30 కోట్ల పెట్టుబడితో యాక్సెల్ ఈఎస్‌జీ సంస్థ కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలంలో ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం పొందింది. ఇక్కడ ఏఐ ఆధారిత పర్యావరణ పర్యవేక్షణ వ్యవస్థ, డ్రోన్లు, సెన్సర్లు, బయోచార్ ఉత్పత్తి కానున్నాయి. 80 ఎకరాల కేటాయింపు. తద్వారా 300 మందికి ఉపాధి లభించనుంది.తిరుపతిలో ఒబెరాయ్‌కి మరోచోట భూమి: తిరుపతిలో ఒబెరాయ్ విల్లాస్ రిసార్ట్‌కు ఇప్పటికే భూమి కేటాయించిన చోట స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతో ఆ కేటాయింపును రద్దు చేసి, వేరే చోట భూమి కేటాయించారు. తిరుపతిలోని 588/ఏలో ఉన్న 20 ఎకరాల్లో ఒబెరాయ్ విల్లాస్ రిసార్ట్ అభివృద్ధికిగాను భూకేటాయింపునకు సంబంధించి ఎస్ఐపీబీ తీసుకున్న నిర్ణయానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.విశాఖ కాపులుప్పాడలో రూ.140 కోట్ల పెట్టుబడితో 2,600 మందికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఇమేజినేటివ్ టెక్నో సొల్యూషన్స్ సంస్థ ఏర్పాటు ప్రతిపాదనకు ఆమోదం లభించిటంది. దీంతో మరిన్ని గ్లోబల్ కేపబులిటీ సెంటర్ (జీసీసీ)లు ఇక్కడ కొలువుదీరే అవకాశాలున్నాయి. ఈ సంస్థకు ఎకరా రూ.2 కోట్లతో 4.05 ఎకరాల కేటాయింపులున్నాయి. విశాఖ జిల్లా గుర్రంపాలెంలో రూ.319 కోట్ల పెట్టుబడితో అవంతి వేర్‌హౌసింగ్ సర్వీసెస్ ఏర్పాటు ప్రతిపాదనకు సైతం ఆమోదం లభించింది. రూ.260 కోట్ల పెట్టుబడితో 800 మందికి ఉద్యోగావకాశాల కల్పనకు అనకాపల్లిలో శన్వీరా ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏర్పాటు ప్రతిపాదనకు ఆమోదముద్ర పడింది.పల్నాడులో ఇప్పటికే కార్యకలాపాలు కొనసాగిస్తున్న శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ రూ.2,260 కోట్ల పెట్టుబడితో మరో 350 మందికి ఉద్యోగాలు కల్పించేందుకుగాను విస్తరణకు చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. విజయనగరం జిల్లాలో 1,166.43 ఎకరాల్లో ప్రైవేట్ మెగా పారిశ్రామిక పార్కు ఏర్పాటు ప్రతిపాదనకు సైతం ఆమోదం పొందింది. రూ.531 కోట్ల పెట్టుబడితో ఇక్కడ 45,000 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయని ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి తెలియజేశారు.

# వేలాదిగా తరలిరండి



**తెలంగాణ సేన తెలంగాణ ఇన్చార్జ్ అరుణ్ ప్రశాంత్ :** ఆదివారం ఖమ్మం పట్టణంలో టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరగబోయే లాఫ్టర్ యోగ జాతీయ సదస్సు కు వేలాదిగా తరలి రావలసిందిగా తెలంగాణ యోగ సంఘం రాష్ట్ర అధ్యక్ష సేవక్, లాఫ్టర్ యోగ సొసైటీ చైర్మన్, యోగవిద్యను కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యాంశంగా చేర్చాలని హైకోర్టులో ఫీల్ దాఖలు చేసిన మరికంటి వెంకట్ అడ్వకేట్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్రం నుంచి గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు గారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్లమెంటు సభ్యులు శ్రీరామ సహాయం రఘురాం రెడ్డి వద్దిరాజు రవిచంద్ర వారితో పాటుగా తెలంగాణ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి గారు బొల్లికొండ శ్రీనివాసరావు , దక్షిణ భారత మానసిక ఆరోగ్య పరిరక్షణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ పి కిషన్ గారు బిక్షమయ్య గురూజీ మంతెన సత్యనారాయణ రాజు గంప నాగేశ్వరరావు అరుణ యోగ మాత వై రామచంద్ర రావు గారు ఇంకా ఆంధ్ర నుంచి యోగా నిపుణులు సంస్థలు దేశవ్యాప్తంగా లాఫ్టర్ యోగ సేవ క్లబ్స్ హైదరాబాద్ క్లబ్బుల అసోసియేషన్ సత్యనారాయణ గారు వెంకటాచారి ప్రముఖులు పాల్గొంటారని ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం బిపిలేని హ్యాపీ భారతకై హ్యాపీ తెలుగు ప్రజలకై ఉద్దేశంతో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లాఫ్టర్ మెడిటేషన్, లాఫ్టర్ ఇస్ ద బెస్ట్ టేస్టీ మెడిసిన్, మరికంటి నవ్వు (నమా)మాటలు, వెంకటన్న నవ్వు శతకము వీటితో పాటుగా ఉచిత జాతీయ స్థాయి లాఫ్టర్ యోగ శిక్షణ కేంద్రం అర్బన్ వెలుగుమట్ల ఫారెస్ట్ ఖమ్మం లోగో ఆవిష్కరణలు ఉంటాయని ,తదనంతరం లాఫింగ్ యోగ పేస్ట్ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమంలో ప్రతి వ్యక్తి ఆనందంగా శక్తివంతంగా బలమైన సమాజం కోసం బలమైన వ్యక్తుల నిర్మాణం కోసం సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం అని యోగవిద్యను పాఠ్యాంశంగా చేర్చే నేర రహిత వేధింపులు లేని దోపిడీ లేని అభివృద్ధి సమాజం ఏర్పడుతుందని ఈ సదస్సు జాతీయస్థాయిలో జరుగుతున్నందున వేలాదిగా తరలి రావలసిందిగా విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో వెంకట్ పాషా శ్రీను కృష్ణ సత్యం రాము పాల్గొన్నారు

# నల్లగొండ జిల్లా, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ గా నియమితులైన పూదరి ధనంజన్



**తెలంగాణ సేన :** తెలంగాణ ఉద్యమం చేసి సాధించుకున్నటువంటి తెలంగాణ ని కల్తీ వ్యాపారాలు చేస్తూ తన తెలంగాణ ప్రజలను మార్వాడీలు మోసం చేస్తున్నారని గ్రహించిన డా పిడమర్తి రవన్న గారు మార్వాడి గో బ్యాక్ జెఎసి స్థాపించారు ఇందులో భాగంగా ఈరోజు రాష్ట్ర కార్యదర్శిగా మరియు నల్గొండ జిల్లా ఇంచార్జ్ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జిగా పూదరి ధనంజన్ ను నియమించారు పూదరి ధనంజన్ మాట్లాడుతూ నాపై నమ్మకం పెట్టుకొని తెలంగాణ ప్రజలకు మేలు జరిగే మార్వాడి గో బ్యాక్ జేఏసీలో అవకాశం కల్పించినటువంటి డా పిడమర్తి రవన్న గారికి కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే తెలంగాణ ప్రజలు తెలుసుకోవాలి మార్వాడీలు ఎలా మోసం చేస్తున్నారనేది ఒక కిరాణా షాపులో నాణ్యతలేని సామాన్లు తయారు చేస్తుంది మార్వాడి అలాగే బంగారం షాపులు పెట్టడం మన అవసరాన్ని వాళ్ళు ఉపయోగించుకోవాలని మన యొక్క బంగారాన్ని తాకట్టులో పెట్టుకొని అతిగా వడ్డీ వసూలు చేయడం అలాగే తాకట్టులో ఉన్న బంగారం తీసుకొని వారు వాళ్ళ ప్రాంతాలకు వెళ్లిపోవడం అలాగే మన పెయింటర్లకు పెయింట్ షాప్ డీలర్షిప్ రాకుండా చేయడం ఎన్నో మోసాలు చేస్తున్న మార్వాడి ఇప్పటికైనా మన తెలంగాణ ప్రజలు గ్రహించాలి అయ్యో పాపం అనుకుంటే మనం ప్రాణాలు తీసేలాగాతయారైన మార్వాడీలు అందరూ గ్రహించాలి మన పిల్లల జీవితాలు దృష్టిలో పెట్టుకొని ఈ మార్వాడి గో బ్యాక్ జేఏసీలో భాగ్య సాములు కావాలి ఖబర్దార్ మార్వాడి కొత్త షాపులు పెడితే తరిమి కొడతాం అంటూ మాట్లాడారు

# జూబ్లీహిల్స్‌లో బీజేపీకి ఎదురుదెబ్బ

**కీలక నేత రాజీనామా**

**పార్టీకి రాజీనామా చేసిన మాజీ జాయింట్ కన్వీనర్ చెర్క మహేశ్**

**రేవంత్ రెడ్డి, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందని తీవ్ర ఆరోపణ**

**బీసీ రిజర్వేషన్ల విషయంలో రెండు పార్టీలు ప్రజలను వంచించాయని విమర్శ**

**దివంగత నేత మాగంటి గోపీనాథ్ కుటుంబానికి అండగా ఉంటానని ప్రకటన**

**ఇకపై ఏ జాతీయ పార్టీలోనూ కొనసాగలేనని స్పష్టీకరణ**



తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం నడుస్తోందని, రెండు పార్టీలు కలిసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపిస్తూ ఓ కీలక నేత బీజేపీకి రాజీనామా చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ మాజీ జాయింట్ కన్వీనర్ చెర్క మహేశ్, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం కమలదళంలో కలకలం రేపింది. ఈ మేరకు తన రాజీనామా లేఖను టీబీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావుకు పంపించారు.సీఎం రేవంత్ రెడ్డితో బీజేపీ నాయకత్వం కుమ్మక్కై అవకాశవాద రాజకీయాలు చేస్తోందని చెర్క మహేశ్ తన లేఖలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. “దేశంలో శత్రువులుగా ఉండే కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణలో మాత్రం కలిసిపోయాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో సామాజిక న్యాయం చేయడంలో రెండు పార్టీలూ విఫలమయ్యాయి” అని ఆయన విమర్శించారు. రైతులు, యువత, మహిళలు, బీసీ వర్గాలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నా బీజేపీ ప్రభుత్వం తరఫున గొంతు విప్పడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రయోజనాలను, ప్రజల ఆత్మగౌరవాన్ని బీజేపీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని మహేశ్ ఆరోపించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై అసెంబ్లీలో గానీ, పార్లమెంట్‌లో గానీ బీజేపీ నేతలు ఏనాడూ ప్రశ్నించిన దాఖలాలు లేవని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీలో కొనసాగడం తనకు ఇష్టం లేదని స్పష్టం చేశారు.ఇకపై తన రాజకీయ ప్రయాణం గురించి వివరిస్తూ, దివంగత నేత మాగంటి గోపీనాథ్ కుటుంబానికి అండగా నిలవడమే తన బాధ్యత అని మహేశ్ తెలిపారు. ఈ కష్టకాలంలో ఆయన అర్ధాంగి సునీతకు పూర్తి మద్దతుగా ఉంటానని ప్రకటించారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం ఇకపై ఏ జాతీయ పార్టీలోనూ కొనసాగలేనని తేల్చిచెప్పారు. తనకు ఇన్నాళ్లూ అవకాశం కల్పించినందుకు బీజేపీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# బాదం నూనె కొనే ముందు ఇవి తెలుసుకోండి.. లేకుంటే రిస్కులో పడుతారు..!



ఈ నూనెలో కొన్ని పదార్థాలు ఉంటాయి. అవి కొందరి చర్మానికి పడవు. ఈ నూనె రాసినప్పుడు చర్మం దురద పెట్టడం, ఎర్రగా అవ్వడం, వేడిగా అనిపించడం వంటి ఇబ్బందులు రావచ్చు. సున్నితమైన చర్మం లేదా అలర్జీలు ఉన్నవారికి ఇది అంత మంచిది కాదు. కాబట్టి బాదం నూనె వాడేటప్పుడు మీ చర్మం రకం ఏంటో తెలుసుకోని వాడడం చాలా ముఖ్యం. ఆయిలీ స్కిన్ ఉన్నవారికి బాదం నూనె సరిగ్గా సెట్ అవ్వదు. ఈ నూనె వాడిన తర్వాత మొటిమలు వచ్చే అవకాశాలు ఎక్కువ. ముఖం మీద నూనె ఉండటం వల్ల మురికి పేరుకుపోయి ఇలాంటి సమస్యలు వస్తాయి. కాబట్టి ఆయిలీ చర్మం ఉన్నవారు ఈ నూనె వాడే ముందు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి బాదం నూనెలోని పదార్థాలు పడవు, దీనివల్ల అలర్జీ వస్తుంది. అలర్జీ వస్తే ముఖం ఎర్రగా మారడం, దురదతో పాటు వాపు రావడం సాధారణంగా జరుగుతుంది. అలాంటప్పుడు వెంటనే నూనె వాడటం ఆపేయాలి. మొదట కొంచెం నూనెను చిన్న చోట రాసి పరీక్షించి చూడటం మంచిది. బాదం నూనె వాడితే కొందరి ముఖంపై ఉండే సహజమైన మెరుపు తగ్గిపోయినట్లు అనిపిస్తుంది. ముఖం కొంచెం జిడ్డుగా, బరువుగా అనిపించవచ్చు. ఇది ముఖం అందాన్ని తగ్గించి.. చర్మం చిరాకుగా కనిపించేలా చేస్తుంది. అందుకే ఈ నూనెను ముఖంపై ఎక్కువగా రాయకూడదు. ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ నూనె రాసుకొని బయటికి వెళ్తే చర్మం మీద మచ్చలు, రంగు మారడం వంటివి జరగవచ్చు. దీనివల్ల చర్మం వేరేలా కనిపిస్తుంది. ఈ సమస్య రాకుండా ఎండలో వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి.

### గుర్తుంచుకోవాల్సిన విషయాలు

మీ చర్మం రకం తెలుసుకోండి.. మీకు బాదం నూనె సరిపోతుందా లేదా అని ముందుగా తెలుసుకోవాలి. సున్నితమైన లేదా ఆయిలీ చర్మం ఉన్నవారు డాక్టర్‌ను అడిగి సలహా తీసుకోవడం మంచిది.

తక్కువగా వాడండి.. నూనెను కొద్దిగానే రాయాలి. ఎక్కువగా రాస్తే చెడు ప్రభావాలు వచ్చే అవకాశం ఉంది.

అలర్జీ పరీక్ష.. కొత్తగా ఈ నూనె వాడే ముందు చేతిపై కొంచెం రాసి చూడండి. దురద లేదా ఎర్రదనం లేకపోతేనే వాడండి.

మంచి నూనెను ఎంచుకోండి.. మార్కెట్లో చాలా రకాల బాదం నూనెలు ఉంటాయి. వాటిలో మంచి నాణ్యత ఉన్న నూనెనే వాడాలి.

ఎండలో జాగ్రత్త.. నూనె రాసిన తర్వాత ఎండలో ఎక్కువగా తిరగకూడదు.

బాదం నూనె చర్మానికి తేమను, మెరుపును ఇస్తుంది. కానీ అందరికీ ఇది సరిగ్గా పనిచేయకపోవచ్చు. మీ చర్మం రకానికి తగిన జాగ్రత్తలు తీసుకుని వాడితేనే బాదం నూనె మంచి ఫలితాలు ఇస్తుంది. ఎండ నుంచి రక్షణ తీసుకుంటూ తక్కువగా వాడితే మీ చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది.

# ఇవి తింటే ఎముకలకు తిరుగుండదు.. మస్తు బలంగా ఉంటాయి..!



మన ఎముకలు బలంగా ఉండాలంటే మనం తినే ఆహారంలో సరైన పోషకాలు ఉండాలి. ముఖ్యంగా కాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్ డి వంటివి ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ పోషకాలు లేకపోతే ఎముకలు బలహీనంగా మారి నొప్పిగా ఉంటాయి. ఒక్కోసారి విరిగిపోయే ప్రమాదం కూడా ఉంది. అందుకే ప్రతిరోజు ఈ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. గుడ్లలో విటమిన్ డి చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ మన శరీరం కాల్షియంను బాగా గ్రహించడానికి సహాయపడుతుంది. విటమిన్ డి ఉండటం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. గుడ్లు తినడం వల్ల ఎముకలకు కావలసిన కాల్షియం కూడా అందుతుంది. అందుకే ప్రతిరోజు గుడ్లు తింటే ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. బాదం, చియా గింజలు, నువ్వులు వంటి నట్స్‌లో కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి సహాయపడతాయి. వీటిని తరచుగా తినడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. అంతేకాకుండా ఇవి మన శరీరానికి రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. పప్పులలో కాల్షియం, మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలకు కావలసిన బలాన్ని ఇస్తాయి. మనం పప్పులు తింటే ఎముకలు బలంగా తయారవుతాయి. ఎముకలకు సంబంధించిన చాలా సమస్యలు ఈ ఆహారం వల్ల తగ్గిపోతాయి. పాలు, పెరుగు, చీజ్ వంటి పాల ఉత్పత్తుల్లో కాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరానికి కావలసిన విటమిన్ డి ని కూడా అందిస్తాయి. దీనివల్ల ఎముకలు బలహీనంగా మారడం తగ్గుతుంది. ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి వయసులోనూ ఈ ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు చేపల్లో విటమిన్ డి, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిని తినడం వల్ల ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో వాపులు తగ్గి ఎముకలు బలంగా తయారవుతాయి. ఆకుకూరలు తింటే మన ఎముకలకు కావలసిన విటమిన్లు, కాల్షియం అందుతాయి. వీటిని ఎక్కువగా తింటే ఎముకలు బలంగా ఉంటాయి. ఎముకలు బలహీనంగా ఉండటం, నొప్పి వంటి సమస్యలు తగ్గి మనం ఆరోగ్యంగా ఉంటాము. బ్రోకలీలో కాల్షియం, విటమిన్ కె, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి.. శరీరంలో హాని చేసే పదార్థాలను తగ్గించడానికి సహాయపడతాయి. బ్రోకలీ తినడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. కొన్నిసార్లు మార్కెట్లో కాల్షియం, విటమిన్ డి కలిపిన ఆహారాలు కూడా దొరుకుతాయి. వీటిని తినడం వల్ల ఎముకలకు కావలసిన పోషకాలు అందుతాయి. ఈ ఆహారాలు ఎముకల సమస్యలు రాకుండా కాపాడతాయి. ఎముకల ఆరోగ్యం కోసం మనం తినే ఆహారం చాలా ముఖ్యం. ప్రతిరోజు సరైన పోషకాలు తీసుకోకపోతే ఎముకలు బలహీనమవుతాయి. కాబట్టి కాల్షియం, విటమిన్ డి వంటి పోషకాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం చాలా అవసరం.

# షుగర్ లెవెల్స్ కంట్రోల్లో ఉండాలంటే పచ్చడి తినాల్సిందే..!




పచ్చళ్లలో మంచి సూక్ష్మజీవులు ఉంటాయి.. వాటిని ప్రోబయోటిక్స్ అంటారు. ఇవి మన కడుపులో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. మంచి బ్యాక్టీరియా పెరగడం వల్ల మనం తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. దీని వల్ల నీరసం తగ్గి.. మనకు ఎక్కువ శక్తి వస్తుంది. అయితే కడుపులో మంట లేదా పుండు ఉన్నవారు మాత్రం పచ్చళ్లను ఎక్కువగా తినకూడదు. అలా తింటే వారి సమస్యలు పెరిగే అవకాశం ఉంది. పచ్చళ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే బరువు తగ్గాలనుకునే వారికి ఇవి బాగా సహాయపడతాయి. బరువు పెరిగే సమస్యతో బాధపడేవారు పచ్చళ్లు తింటే బరువు అదుపులో ఉంటుంది. కానీ ఎప్పుడూ కొద్దిగానే తినాలి. ఎక్కువ తింటే మాత్రం సమస్యలు రావచ్చు. కాబట్టి పచ్చళ్లను తగినంత పరిమాణంలో తీసుకోవడం మంచిది. కండరాల నొప్పులు తగ్గించడంలో కూడా పచ్చళ్లు సహాయపడతాయి. వ్యాయామం చేసిన తర్వాత వచ్చే కండరాల నొప్పిని తగ్గించడానికి ఇవి బాగా పనిచేస్తాయి. ఇది ఆటలు ఆడేవారికి లేదా వ్యాయామం చేసేవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కండరాల నొప్పి తగ్గితే శరీరం బాగా పనిచేస్తుంది.. అలాగే శక్తి కూడా ఎక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడంలో పచ్చళ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పచ్చళ్లలో ఉండే పోషకాలు రక్తాన్ని ఎక్కువగా పెరగకుండా చూస్తాయి. దీని వల్ల డయాబెటిస్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. రక్తంలో చక్కెర సరైన స్థాయిలో ఉంటే మన ఆరోగ్యం బాగుంటుంది.. మనం తేలికగా ఉంటాము. పచ్చళ్లలో చాలా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన శరీరంలో హాని చేసే కణాలను (ఫ్రీ రాడికల్స్) ఎదుర్కొంటాయి. ఈ ఫ్రీ రాడికల్స్ వల్ల చాలా రకాల రోగాలు వస్తాయి. పచ్చళ్లను తరచుగా తినడం వల్ల క్యాన్సర్ లాంటి పెద్ద రోగాలు రాకుండా సహాయపడుతుంది. మన శరీరం ఆరోగ్యంగా ఉండటానికి పచ్చళ్లు చాలా అవసరం. పచ్చళ్లు తినడం వల్ల మన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. అంటే మన శరీరాన్ని రోగాల నుంచి కాపాడే శక్తి బలపడుతుంది. పచ్చళు తీసుకోవడం వల్ల వైరస్, బ్యాక్టీరియా వంటి ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. వాతావరణం మారినప్పుడు వచ్చే జబ్బులు కూడా రాకుండా ఉంటాయి. కాబట్టి పచ్చళ్లు తినడం మన ఆరోగ్యానికి మంచిది. మన గుండెను బలంగా ఉంచడంలో కూడా పచ్చళ్లు సహాయపడతాయి. పచ్చళ్లలో ఉండే ప్రోబయోటిక్స్ గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. గుండె ఆరోగ్యం బాగుంటే మనం సంతోషంగా ఉండగలుగుతాము. పచ్చళ్లలోని పోషకాల వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి.. మన శరీరం బలంగా మారుతుంది. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో పచ్చళ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ ఎక్కువైతే చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. పచ్చళ్లలో ఉండే పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. శరీరంలో కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. కొవ్వు తగ్గడం వల్ల బరువు తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ విధంగా పచ్చళ్లను మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల మన శరీరానికి ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి.

# మానసిక సమస్యలకు మందు మన పొట్టలోనే

**అధ్యయనంలో ఆసక్తికర విషయాలు!**


**మానసిక ఆరోగ్యానికి, పేగుల్లోని సూక్ష్మజీవులకు మధ్య బలమైన సంబంధం**

**యూనివర్శిటీ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా పరిశోధకుల అధ్యయనంలో వెల్లడి**

**డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలకు కొత్త చికిత్సా మార్గాలకు అవకాశం**

**ప్రోబయోటిక్స్, ఆహార మార్పులతో మానసిక ఆరోగ్యం మెరుగుపడే ఛాన్స్**

**ప్రస్తుత మందులకు స్పందించని వారికి ఈ పరిశోధన ఓ కొత్త ఆశ**



మన మానసిక ఆరోగ్యానికి, పొట్టలోని పేగులకు సంబంధం ఉందంటే నమ్మగలమా? కానీ ఇదే నిజమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని వేధిస్తున్న డిప్రెషన్ (కుంగుబాటు), యాంగ్జయిటీ (ఆందోళన) వంటి తీవ్రమైన మానసిక సమస్యలకు పరిష్కారం మన పేగుల్లోనే దాగి ఉందని తాజా అధ్యయనం ఒకటి స్పష్టం చేస్తోంది. ఈ ఆవిష్కరణ మానసిక ఆరోగ్య చికిత్సా విధానంలో ఒక విప్లవాన్నే సృష్టించగలదని నిపుణులు భావిస్తున్నారు. యూనివర్శిటీ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా పరిశోధకులు పేగులు, మెదడు మధ్య ఉన్న సంబంధంపై లోతైన అధ్యయనం చేశారు. పేగుల్లో నివసించే కోట్ల సంఖ్యలోని సూక్ష్మజీవులు (గట్ మైక్రోబయోమ్) మెదడు పనితీరును, రసాయన సమతుల్యతను నేరుగా ప్రభావితం చేయగలవని తమ పరిశోధనలో బలమైన ఆధారాలు కనుగొన్నారు. ఈ కీలక వివరాలను ప్రతిష్ఠాత్మక 'నేచర్ మెంటల్ హెల్త్' జర్నల్‌లో ప్రచురించారు. ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన శ్రీనివాస్ కామత్ మాట్లాడుతూ... "మానసిక ఆరోగ్య పరిశోధనలలో పేగు-మెదడు సంబంధం అనేది అత్యంత ఆసక్తికరమైన అంశం. మన జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవులు రసాయన, నరాల మార్గాల ద్వారా మెదడుతో మాట్లాడతాయని, మన మానసిక స్థితిని, ఒత్తిడి స్థాయిలను, ఆలోచనా శక్తిని కూడా ప్రభావితం చేస్తాయని మాకు ఇప్పటికే తెలుసు" అని వివరించారు. పేగుల్లోని మార్పులు మానసిక వ్యాధులకు కారణమవుతాయా? లేక కేవలం వాటి లక్షణమా? అనే ప్రశ్నకు ఈ అధ్యయనం సమాధానం ఇస్తోందని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 97 కోట్ల మంది మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో మూడింట ఒక వంతు మందికి ప్రస్తుత మందులు లేదా చికిత్సలు సరిగా పనిచేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కొత్త పరిశోధన ఆశాకిరణంగా మారింది. పరిశోధనలో పాలుపంచుకున్న డాక్టర్ పాల్ జాయిస్ మాట్లాడుతూ... "మానసిక వ్యాధులలో పేగు బ్యాక్టీరియా ప్రత్యక్ష పాత్ర పోషిస్తోందని రుజువైతే, వ్యాధి నిర్ధారణ, చికిత్స, నివారణ పద్ధతులు పూర్తిగా మారిపోతాయి. ప్రోబయోటిక్స్, సరైన ఆహారం వంటి మైక్రోబయోమ్ ఆధారిత చికిత్సలు తక్కువ ఖర్చుతో, సురక్షితంగా, అందరికీ అందుబాటులోకి వస్తాయి" అని తెలిపారు. జంతువులపై చేసిన ప్రయోగాలలో పేగుల్లోని సూక్ష్మజీవులను మార్చడం ద్వారా వాటి ప్రవర్తన, ఒత్తిడి స్థాయిలలో మార్పులు రావడం జరిగింది. అలాగే డిప్రెషన్, స్కిజోఫ్రెనియా వంటి సమస్యలున్న వారిలో పేగుల పనితీరు అస్తవ్యస్తంగా ఉండటం వంటివి గమనించారు. ఆహారం, పర్యావరణం, జీవనశైలి వంటి అంశాలు పేగు-మెదడు సంబంధాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో తెలుసుకునేందుకు భవిష్యత్తులో మరింత విస్తృతమైన పరిశోధనలు అవసరమని శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు.

# చంద్ర బింబంలా మెరిసే ఫేస్ మీ సొంతం కావాలా చాక్లెట్ ఈ ఫేస్ ప్యాక్ లు ట్రై చేయండి



వేసవిలో, ఎండ, దుమ్ము, కాలుష్యం కారణంగా చర్మంపై టాన్ పెరిగిపోతుంది. ముఖం మీద మొటిమలు, నల్లటి మచ్చలు రావడం మొదలవుతుంది. ఇది చర్మం కాంతిని తగ్గిస్తుంది. కనుక ఈ సమస్యలన్నింటినీ వదిలించుకోవడానికి ఇంట్లోనే చాక్లెట్‌తో ఫేస్ మాస్క్ తయారు చేసుకోవచ్చు. కనుక ఈ రోజు ఫేస్ మాస్క్ ను ఎలా తయారు చేయాలి? దాని ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం. చంద్ర బింబంలా మెరిసే ఫేస్ మీ సొంతం కావాలా.. చాక్లెట్ ఈ ఫేస్ ప్యాక్ లు ట్రై చేయండి.. బెస్ట్ రిజల్ట్ మీ సొంతం.. మీరు ఎవరికైనా చాక్లెట్ బహుమతిగా ఇచ్చి ఉంటారు లేదా కొన్నిసార్లు మూడ్ ని మార్చుకోవడానికి చాక్లెట్ ని తింటూ ఉంటారు. పిల్లలు అయినా, పెద్దలు అయినా, అందరికీ చాక్లెట్ అంటే ఇష్టం. అందుకే చాక్లెట్ ని తినే అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉంటారు. అయితే చాక్లెట్ చర్మ సమస్యలను నయం చేయడంలో కూడా సహాయపడుతుందని మీకు తెలుసా? చాక్లెట్ తో తయారు చేసిన ఫేస్ ప్యాక్ ని ముఖం మీద అప్లై చేయడం ద్వారా గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చు. ఈ ఫేస్ మాస్క్‌లు ముఖంపై పేరుకున్న మురికిని తొలగించి చర్మాన్ని శుభ్రంగా చేస్తుంది. కనుక ఇక నుంచి చాక్లెట్ తినడంతో పాటు, చాక్లెట్ ఫేస్ మాస్క్ ని అప్లై చేసుకునే ప్రయత్నం చేయండి. అయితే చాక్లెట్ చర్మానికి ఎలా మేలు చేస్తుంది. దీనిని ముఖానికి అప్లై చేయడం సురక్షితమేనా వంటి అనేక ప్రశ్నలు మనస్సులో మెదులుతూ ఉంటాయి. కనుక ఈ రోజు చర్మ సంరక్షణలో చాక్లెట్‌ను ఎలా భాగంగా చేసుకోవచ్చో తెలుసుకుందాం. తద్వారా మీ చర్మం మెరుపు చెక్కుచెదరకుండా ఉంటుంది.

### చాక్లెట్ చర్మానికి ఎందుకు మేలు చేస్తుంది?

డార్క్ చాక్లెట్‌లో కాటెచిన్‌లు, పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాల్స్ ఉంటాయి. డార్క్ చాక్లెట్‌లో ఉండే ఫ్లేవనాయిడ్లు కొల్లాజెన్ ఉత్పత్తికి కూడా సహాయపడతాయి. ఇది మీకు ప్రకాశవంతమైన, మచ్చలేని చర్మాన్ని ఇస్తుంది.

### ఆ దేశంలో నరకానికి ద్వారం.. అక్కడికి వెళ్తే ప్రాణంతో తిరిగి రారట

**చాక్లెట్ డార్క్ చాక్లెట్ ఫేస్ మాస్క్ తో ఈ 5 ఫేస్ మాస్క్ లను తయారు చేసుకోండి.**

చాక్లెట్ ,షుగర్ పేస్ మాస్క్ తయారు చేయడానికి 2 డార్క్ చాక్లెట్లు, 4-5 చెంచాల పాలు, 3 చెంచాల బ్రౌన్ షుగర్ మరియు 1 చెంచా ఉప్పు అవసరం. ముందుగా చాక్లెట్ కరిగించి దానిలో ఉప్పు , చక్కెర కలపండి. చల్లారిన తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాలు ఉంచి.. ఆపై చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. ఈ మాస్క్ మీ చర్మాన్ని మృదువుగా , కాంతి వంతంగా మార్చడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్ , అరటిపండు ఫేస్ మాస్క్

చాక్లెట్ .. అరటిపండు ఫేస్ మాస్క్ తయారు చేయడానికి 2 టీస్పూన్ల కోకో పౌడర్, 1 టీస్పూన్ తేనె, అర కప్పు గుజ్జు చేసిన అరటిపండు, 1 టీస్పూన్ పెరుగు అవసరం. ఈ వస్తువులన్నింటినీ కలిపి పేస్ట్ లా చేసి ముఖం , మెడపై అప్లై చేసి, గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కనుక ఇది మీ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్, ఓట్ మీల్ తో మచ్చలేని చర్మాన్ని పొందండి

ఈ ఫేస్ మాస్క్ తయారు చేయడానికి అర కప్పు కోకో పౌడర్, 3 చెంచాల ఓట్ మీల్, 1 చెంచా క్రీమ్, తేనె కలపండి. తర్వాత ముఖం, మెడపై 20 నిమిషాలు అప్లై చేసి గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. మీరు ఈ ఫేస్ మాస్క్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు.

### చాక్లెట్, శనగపిండి మాస్క్ మీ చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది.

ఈ మాస్క్ తయారు చేయడానికి మీకు 2 చెంచాల శనగపిండి, 1 చెంచా పెరుగు, అర కప్పు కోకో పౌడర్, సగం నిమ్మకాయ అవసరం. ఈ వస్తువులన్నింటినీ కలిపి ఈ ఫేస్ మాస్క్‌ను ముఖంపై 30 నిమిషాలు అప్లై చేసి, ఆరిన తర్వాత ముఖం కడుక్కోవాలి. మీరు దీన్ని వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. నిమ్మకాయలో విటమిన్ సి ఉంటుంది. ఇది ముఖం మీద నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్ , పసుపు ఫేస్ మాస్క్ తో మెరిసే చర్మాన్ని పొందండి

ఈ మాస్క్ తయారు చేయడానికి 2 టీస్పూన్ల కోకో పౌడర్, 1 టీస్పూన్ పసుపు పొడి , 2 టీస్పూన్ల పాలు కలిపి ముఖం మీద 20 నిమిషాలు అప్లై చేయండి. ఇది మీకు మచ్చలేని, ప్రకాశవంతమైన చర్మాన్ని ఇస్తుంది.

# తేనెలో జీడిపప్పు నానబెట్టి ఎప్పుడైనా తిన్నారా? మీ గుండెకు వేయి ఏనుగుల బలం..



ఆరోగ్యానికి మేలు చేసే డ్రైఫ్రూట్స్‌లలో జీడిపప్పు ముఖ్యమైనది. అయితే కొందరు కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడి వీటిని తినేందుకు విముఖత చూపుతున్నారు. వీటిల్లో ఉండే పాలీఅన్‌శాచ్యురేటెడ్, మోనోఅన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, ఒంట్లో ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా, ఇతర దుష్ఫలితాలు తలెత్తకుండా కాపడుతాయని.. జీడిపప్పు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. అయితే కొందరు కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడి వీటిని తినేందుకు విముఖత చూపుతున్నారు. నిజానికి, జీడిపప్పు గుండెకు చేసే మేలు మరే ఇతర డ్రైఫ్రూట్స్ కూడా చేయవని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. వీటిల్లో ఉండే పాలీఅన్‌శాచ్యురేటెడ్, మోనోఅన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, ఒంట్లో ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా, ఇతర దుష్ఫలితాలు తలెత్తకుండా కాపడుతాయని చెబుతున్నారు. దీంతో గుండె జబ్బులు రాకుండానూ నిరోధించవచ్చు. వీటిల్లో ఎక్కువగా ఉండే మెగ్నీషియం కూడా గుండెకు ఎంతో మేలు చేస్తుంది. అయితే మనలో చాలా మందికి జీడిపప్పును వేయించుకుని.. దానిపై లైట్‌గా చాట్ మసాలా చల్లి కాస్త ఉప్పగా, కారంగా వీటిని తినడం అలవాటు. అలాగే కొందరికి పంచదారతో లేదంటే బెల్లంతో పాకం పట్టి అందులో కలిపి వీటిని తింటుంటారు. అయితే.. మీకు తెలుసా? తేనెలో జీడిపప్పు నానబెట్టి తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడన్ని లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు ముఖ్యంగా ప్రతి సీజన్లో వచ్చే వ్యాధుల నుంచి ఆరోగ్యాన్ని కాపడటంలో జీడిలోని సుగుణాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు. తేనెలో జీడిపప్పు నానబెట్టి తీసుకోవడం వల్ల వీటిలోని కాల్షియం, సోడియం, విటమిన్ సి, విటమిన్ బి, విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఐరన్, ప్రోటీన్స్, యాంటీఆక్సిడెంట్స్ వంటివి సమృద్ధిగా శరీరానికి అందుతాయి. ఇక తేనె గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బరువు తగ్గడం నుంచి డిప్రెషన్ ఆపడం వరకు ఎన్నో రకాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి ప్రసాధించిన సహజ తేనెలో జీడిపప్పు నానబెట్టి తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి చక్కని ఉపశమనం లభిస్తుంది.

### దంచి కొడుతున్న వానలు.. ఈదురు గాలులతో వడగండ్లు! ఆరెంజ్ అలర్ట్ జారీ

అలాగే కంటి సంబంధిత సమస్యలు కూడా దరిచేరవు. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న వారికి ఇది మంచి ఎంపిక. మెదడు కూడా చురుగ్గా పనిచేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తుంది. అయితే తేనెలో నానబెట్టిన జీడిపప్పు మితంగా తింటేనే అది అమృతంలా పనిచేస్తుంది. ఎందుకంటే ఇందులో అధిక కేలరీలు ఉంటాయి. రుచిగా ఉందికదాని అపరిమితంగా తీసుకుంటే మొదటికే మోసం వస్తుంది. కాబట్టి రోజుకు ఒక స్పూన్ చొప్పున తీసుకుంటే మంచి ఫలితాలు పొందొచ్చు.

# ఈ జ్యూస్ తో కడుపు నిండుగా.. బరువు తగ్గడం గ్యారెంటీ..!



నిమ్మకాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మన శరీరంలో జీవక్రియను పెంచి కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగితే శరీరం తేలికగా చురుకుగా ఉంటుంది. అంతేకాకుండా శరీరానికి నీరు కూ కీరదోస ఆకులు, పుదీనా ఆకులు, నిమ్మరసం కలిపి తాగితే వేసవి వేడిని తగ్గించడంతో పాటు శరీరం నిండుగా నీటితో ఉంటుంది. ఈ డ్రింక్స్ చల్లగా ఉండి మనకు శక్తినిస్తాయి. బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి, శరీరం వేడిని తగ్గిస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ ను నీటిలో కలిపి రోజుకు ఒకసారి తాగడం వల్ల రక్తంలోని చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. దీనివల్ల మనం ఎక్కువ ఆహారం తీసుకోకుండా ఉంటాము. కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. బరువు తగ్గడం సులభం అవుతుంది. గ్రీన్ టీలో కెటాచిన్స్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుతాయి. వేసవిలో ఉదయం, సాయంత్రం గ్రీన్ టీ తాగడం బరువు తగ్గడానికి చాలా మంచిది. ఇది మన శరీరానికి శక్తిని కూడా ఇస్తుంది చియా గింజల్లో ఎక్కువ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. వీటిని నీటిలో నిమ్మరసం కలిపి తీసుకుంటే జీవక్రియ వేగంగా జరుగుతుంది. కొవ్వు కరిగి శరీరం తేలికగా అవుతుంది. అంతేకాకుండా పేగులు కూడా సరిగ్గా పని చేస్తాయి. పుచ్చకాయలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి, నీరు ఎక్కువగా ఉంటుంది. దీని జ్యూస్ తాగితే మన శరీరం నిండుగా నీటితో ఉంటుంది. కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీనివల్ల మనం తక్కువ ఆహారం తింటాము. బరువు తగ్గడం సులభం అవుతుంది. అలోవెరా జ్యూస్ మన శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి బరువును అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. ఈ జ్యూస్ చర్మానికి కూడా చాలా మంచిది. కొబ్బరి నీళ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇది మన శరీరాన్ని నిండుగా నీటితో ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది ఆకలిని నియంత్రించడానికి సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తాగితే శరీరం చల్లగా, ఆరోగ్యంగా ఉంటుంది. వేసవి కాలంలో ఈ సహజ డ్రింక్ లు తాగడం అలవాటు చేసుకుంటే మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గడానికి ప్రయత్నించే వారికి కూడా ఈ డ్రింక్ లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

## భారతీయుల కోసం భారీ ఆఫర్ ప్రకటించిన ఎలాన్ మస్క్..! 48 శాతం తగ్గింపుతో చౌవకా..



ఎలాన్ మస్క్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ భారతదేశంలో తన ప్రీమియం చందాల ధరలను గణనీయంగా తగ్గించింది. మొబైల్ వినియోగదారులకు 48 శాతం వరకు, వెబ్ వినియోగదారులకు 34 శాతం వరకు తగ్గింపులు లభిస్తున్నాయి. ప్రాథమిక చందా ధరలు కూడా తగ్గాయి. భారతీయుల కోసం ఎలాన్ మస్క్‌కు చెందిన ఎక్స్ భారీ ఆఫర్‌ను ప్రకటించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ భారతదేశంలోని తన వినియోగదారులకు సబ్‌స్క్రిప్షన్ ఫీజులను గణనీయంగా తగ్గించిందని నివేదికలు సూచిస్తున్నాయి. సోసిలా మీడియా ప్లాట్‌ఫామ్ 48 శాతం వరకు డిస్కౌంట్లను అందిస్తోంది. దాని పోర్టల్‌లోని ఆప్డేట్ ప్రకారం.. మొబైల్ యాప్ వినియోగదారులకు ప్రీమియం ఖాతా సబ్‌స్క్రిప్షన్ ఫీజును దాదాపు 48 శాతం తగ్గించారు. ఈ డిస్కౌంట్ నెలవారీగా ఖర్చును రూ.900 నుండి రూ.470కి తగ్గించింది. అదనంగా వెబ్ ఖాతాలకు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ఫీజు దాదాపు 34 శాతం తగ్గింది, రూ.650 నుండి రూ.427కి మారింది. ప్రీమియం, ప్రీమియం-ప్లస్ సేవల సబ్‌స్క్రైబర్లు వారి పేరు లేదా %×ఙ% పక్కన చెక్‌మార్క్‌ను అందుకుంటారు. యాప్ స్టోర్‌లు విధించే అదనపు రుసుముల కారణంగా మొబైల్ యాప్ సబ్‌స్క్రిప్షన్ ధర రూ.470 ఎక్కువగా ఉందని గమనించబడింది. ప్రాథమిక సబ్‌స్క్రైబర్‌ల కోసం నెలవారీ సబ్‌స్క్రిప్షన్ రుసుములో 30 శాతం తగ్గింపు కూడా ఉంది, ఇది రూ.243.75 నుండి రూ.170కి తగ్గించబడింది. ప్రాథమిక ఖాతాదారులు పోస్ట్‌లను సవరించడానికి, పొడవైన పోస్ట్‌లను వ్రాయడానికి, నేపథ్య వీడియో ప్లేబ్యాక్‌ను ప్రారంభించడానికి, వీడియోలను డౌన్‌లోడ్ చేయడానికి అనుమతించే లక్షణాలను ఆనందిస్తారు. ప్రాథమిక ఖాతాలకు వార్షిక చందా రుసుము దాదాపు 34 శాతం తగ్గింది. గతంలో రూ.2,590.48గా ఉన్న దీని ధర ఇప్పుడు రూ.1,700గా ఉంది. ఎక్స్ ఖాతాలకు ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ ఇప్పుడు వెబ్ వినియోగదారులకు 26 శాతం తక్కువ రేటుతో రూ.2,570కి అందుబాటులో ఉంది. గతంలో ఇది రూ.3,470గా ఉండేది. ప్రీమియం ప్లస్ ఖాతాలు ఉన్న వినియోగదారులు ప్రకటన రహిత అనుభవాన్ని, కథనాలను వ్రాయగల సామర్థ్యాన్ని 4తో ను ఆస్వాదించవచ్చు. చివరగా, ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ మొబైల్ వెర్షన్ ధర ఇప్పుడు రూ. 3,000గా ఉంది. ఇంతకుముందు దాదాపు రూ. 5,100గా ఉండేది.

### భారత్‌లో ఇటాలియన్ స్కూటర్లు..

## ఫీచర్స్ మామూలుగా లేవుగా..



ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్.. ఇటాలియన్ ద్విచక్ర వాహన సంస్థ (వెలోసిఫెరో) ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో భారతదేశంలో తన కొత్త మాబ్‌స్టర్ స్కూటర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మాబ్‌స్టర్ భారతదేశంలో కంపెనీ రెండవ మోడల్ అవుతుంది. కంపెనీ గతంలో %ూఖీ% టెన్నిస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఇది స్పోర్టీ స్కూటర్ అవుతుంది. ఇందులో ఇన్-బిల్ట్ డాష్‌క్యామ్ వంటి అనేక అధునాతన లక్షణాలు ఉంటాయి. భారతదేశంలో బ్రిక్స్టన్ మోటార్ సైకిళ్లను కూడా విక్రయించే మోటోహాస్ ద్వారా %ూఖీ% భారతదేశానికి తీసుకువస్తోంది. మోబ్‌స్టర్ పెట్రోల్‌తో నడిచే స్కూటర్, ప్రత్యేకంగా యువ కస్టమర్ల కోసం రూపొందించారు. దీనిని ప్రముఖ ఇటాలియన్ డిజైనర్ అలెశాండ్రో టార్టారిని రూపొందించారు. దీని లుక్ హై-పెర్ఫార్మెన్స్ స్ట్రీట్‌ఫైటర్ మోటార్‌సైకిళ్ల నుండి ప్రేరణ పొందింది. దీని డిజైన్ చాలా పదునైనది, ఆకర్షణీయమైనదిగా ఉండనుంది. దీని బాడీపై చాలా కట్‌లు, మడతలు ఉన్నాయి. దీని ముందు భాగంలో లతో కూడిన ట్విన్ హెడ్‌లైట్లు, పొడవైన ఫ్లైస్క్రీన్, ఓపెన్ హ్యాండిల్‌బార్ ఉన్నాయి. సైడ్ ప్రొఫైల్‌లో తక్కువ బాడీవర్క్, ఎక్స్‌పోజ్డ్ ఇంజిన్, కాంపాక్ట్ సీటు ఉన్నాయి.

**అద్భుతమైన ఫీచర్స్:** ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్ బ్రేక్‌లు ఉంటాయి. ఇందులో అల్లాయ్ వీల్స్ ఉంటాయి. వీటిపై ప్రీమియం టైర్లు ఉంటాయి. అయితే కంపెనీ పెద్దగా సమాచారాన్ని పంచుకోలేదు. ఇందులో ఫ్రంట్ డాష్‌క్యామ్, లిక్విడ్ కూలింగ్, స్విచ్చబుల్ %ూదీూ% వంటి ఫీచర్లు ఉంటాయి. దీనితో, 5-అంగుళాల డిస్‌ప్లే అందుబాటులో ఉంటుంది. ఇది రైడ్ డేటా, నోటిఫికేషన్‌లు, కంట్రోల్ సిస్టమ్ ఉంటుంది. ఇది మొబైల్ స్క్రీన్ మిర్రరింగ్ సౌకర్యాన్ని కలిగి ఉంటుంది. తద్వారా నావిగేషన్, కాల్స్, మ్యూజిక్‌ను నియంత్రించవచ్చు. %ఖూదీ% ఛార్జింగ్ పోర్ట్ కూడా అందుబాటులో ఉంటుంది.

### శక్తివంతమైన ఇంజిన్

ఇది లిక్విడ్-కూల్డ్‌గా ఉంటుందని, అంతర్జాతీయంగా ఈ స్కూటర్ 125 సిసి, 180 సిసి ఇంజిన్ ఎంపికలలో లభిస్తుంది. 125 సిసి ఇంజిన్ 11.8 బిహెచ్‌పి, 11.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఇస్తుంది. అయితే 180 సిసి ఇంజిన్ 17.7 బిహెచ్‌పి, 15.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 180 సిసి వెర్షన్ భారతదేశంలో లాంచ్ అవుతుందని నమ్ముతారు. మోటోహాస్ ఇండియా మొదట ఢిల్లీ, పూణే, బెంగళూరు, అహ్మదాబాద్, గోవా, కొల్హాపూర్, సాంగ్లి వంటి ముఖ్య నగరాల్లో మోబ్‌స్టర్ అమ్మకాలను ప్రారంభించి, తరువాత ఇతర నగరాలకు విస్తరిస్తుంది. రాబోయే కొన్ని నెలల్లో ఈ లాంచ్ జరుగుతుందని భావిస్తున్నారు. ఈ స్కూటర్ ఒక ప్రత్యేక విభాగాన్ని లక్ష్యంగా చేసుకుంటుంది. ఇది రాబోయే హీరో జూమ్ 160, కొత్త అప్రిలియా 175, యమహా ఏరోక్స్ 155 వంటి ప్రీమియం స్కూటర్లతో పోటీ పడనుంది.

## 699.96 బిలియన్ డాలర్లకు పెరిగిన భారత ఫారెక్స్ నిల్వలు

**అక్టోబర్ 3తో ముగిసిన వారానికి ఆర్బీఐ డేటా విడుదల**

**విదేశీ కరెన్సీ అసెట్స్ 577.71 బిలియన్ డాలర్లు**

**98.77 బిలియన్ డాలర్లకు చేరిన బంగారం నిల్వలు**



అక్టోబర్ 3తో ముగిసిన వారానికి భారత దేశ విదేశీ మారక నిల్వలు 699.96 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆర్బీఐ శుక్రవారం విడుదల చేసిన డేటా ద్వారా వెల్లడైంది. రిజర్వులో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు ఈ వారంలో 577.71 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఈ డేటా తెలుపుతోంది.మొత్తం మీద విదేశీ మారక నిల్వలు గత వారంలో 700.24 బిలియన్ డాలర్ల నుంచి స్వల్పంగా తగ్గినప్పటికీ, బంగారం నిల్వలు 3.75 బిలియన్ డాలర్లకు పైగా పెరిగి 98.77 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు బంగారాన్ని సేకరించాయి.2024 నుంచి ఆర్బీఐ బంగారం నిల్వలకు 75 టన్నులు జోడించింది. దీంతో భారత్ వద్ద బంగారం నిల్వలు 880 టన్నులకు చేరుకున్నాయి. ఇది ఇప్పుడు విదేశీ మారక నిల్వల్లో 14 శాతంగా ఉందని మోర్గాన్ స్టాన్లీ నివేదిక తెలిపింది. విదేశీ మారక నిల్వలు పెరగడం వల్ల ఆర్బీఐకి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ బలోపేతం కావడానికి అధిక అవకాశం లభిస్తుంది. తగినంత ఫారెక్స్ నిల్వలు, రూపాయి విలువ మరింత పతనం కాకుండా నిరోధిస్తాయి.భారతదేశం వద్ద ఉన్న విదేశ మారక ద్రవ్యంతో 11 నెలలకు పైగా వస్తువుల దిగుమతి, దాదాపు 96 శాతం రుణాల చెల్లింపునకు నిధులు సమకూర్చుకోవచ్చని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు.

## ఆధార్ అప్‌డేట్ 2025.. మొబైల్ నంబర్, అడ్రస్, స్పెల్లింగ్ మార్చండిలా!




ఆధార్ కార్డులో వివరాలు సరిచేసుకోవడం ఇప్పుడు మరింత సులభం. మీ పేరులో అక్షర దోషం ఉన్నా, మొబైల్ నంబర్ మారినా, చిరునామా మార్చుకోవాలన్నా.. 2025 నాటికి ఈ ప్రక్రియ చాలా సరళమైంది. ఆన్‌లైన్‌లో గానీ, దగ్గర్లోని ఆధార్ కేంద్రంలో గానీ ఈ మార్పులు చేసుకోవచ్చు.

బ్యాంకింగ్, ప్రభుత్వ పథకాలు వంటి ముఖ్యమైన సేవలకు ఆధార్ వివరాలు పక్కాగా ఉండడం తప్పనిసరి. మీ ఆధార్ వివరాలు వేగంగా, ఇబ్బందులు లేకుండా ఎలా అప్‌డేట్ చేసుకోవాలో ఇక్కడ వివరిస్తున్నాం. కొన్ని పెద్ద మార్పులు లేదా దిద్దుబాట్ల కోసం, ముఖ్యంగా బయోమెట్రిక్స్‌కు సంబంధించిన వాటికి, లేదా మీ మొబైల్ నంబర్ ఆధార్‌తో రిజిస్టర్ కాకపోతే, ఆధార్ నమోదు కేంద్రం లేదా ఆధార్ సేవా కేంద్రాన్ని సందర్శించడం తప్పనిసరి. ఏ అప్‌డేట్ అభ్యర్థనకైనా అసలు సహాయక పత్రాలను వెంట తీసుకెళ్లండి.

**ఆధార్ కార్డులో చిరునామా మార్చండి ఇలా (ఆన్‌లైన్‌లో):** మీ మొబైల్ నంబర్ ఆధార్‌తో అనుసంధానమై ఉంటే, చిరునామా మార్పు సులభం.

1: వెబ్‌సైట్‌లోకి వెళ్ళండి. అధికారిక వెబ్‌సైట్‌కువెళ్ళండి. మీ 12 అంకెల ఆధార్ నంబర్, క్యాప్చా ఎంటర్ చేసి, రిజిస్టర్ మొబైల్ నంబర్‌కు వచ్చిన తో లాగిన్ అవ్వండి.

2: 'అడ్రస్ అప్‌డేట్' ఎంచుకోండి. లాగిన్ అయ్యాక, డాష్‌బోర్డ్‌లో 'అడ్రస్ అప్‌డేట్' ఆప్షన్ క్లిక్ చేయండి.

3: ఆన్‌లైన్ అప్‌డేట్ మొదలుపెట్టండి. ఆ తర్వాతి పేజీలో 'అప్‌డేట్ ఆధార్ ఆన్‌లైన్' బటన్ నొక్కండి.

4: మార్గదర్శకాలు చదవండి. చూపించిన మార్గదర్శకాలను జాగ్రత్తగా చదివి, 'ప్రొసీడ్ టు అప్‌డేట్ ఆధార్' నొక్కండి.

5: 'అడ్రస్' ఎంపిక చేసుకోండి. ఇచ్చిన ఆప్షన్ల నుండి 'అడ్రస్'ను ఎంచుకుని, మళ్ళీ 'ప్రొసీడ్ టు అప్‌డేట్ ఆధార్' క్లిక్ చేయండి.

6: కొత్త చిరునామా వివరాలు, రుజువు అప్‌లోడ్ చేయండి. మీ ప్రస్తుత చిరునామా వివరాలు కనిపిస్తాయి. కిందకు స్క్రోల్ చేసి, కొత్త వివరాలు ఎంటర్ చేయండి. 'కేర్ ఆఫ్' ఫీల్డ్‌లో (తల్లిదండ్రులు/జీవిత భాగస్వామి పేరు) సహా కొత్త చిరునామా, సంబంధిత పోస్ట్ ఆఫీస్ వివరాలు నింపండి. ఆమోదయోగ్యమైన అడ్రస్ ప్రూఫ్ డాక్యుమెంట్‌ను డ్రాప్‌డౌన్ లిస్ట్ నుండి ఎంచుకుని, దాని స్పష్టమైన స్కాన్ కాపీని అప్‌లోడ్ చేయండి. ఆపై 'నెక్స్ట్' నొక్కండి.

7: వివరాలు సరిచూసి, డబ్బు చెల్లించండి. మీరు అప్‌డేట్ చేసిన వివరాలు కనిపిస్తాయి. అన్ని వివరాలు సరిచూసుకోండి. సరిగ్గా ఉంటే, రూ. 50 చెల్లించి ప్రక్రియను పూర్తి చేయండి. ఈ రుసుము తిరిగి ఇవ్వరు.

**ఆధార్ కార్డులో మొబైల్ నంబర్ మార్చండి ఇలా:** 2025 జూలై నాటికి, ఆధార్‌లో మొబైల్ నంబర్ మార్పు పూర్తిగా ఆన్‌లైన్‌లో సాధ్యపడదు. దీనికి బయోమెట్రిక్ వెరిఫికేషన్ అవసరం. మీరు ఆధార్ సేవా కేంద్రాన్ని సందర్శించాలి. అయితే, అపాయింట్‌మెంట్ ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు.

1: వెబ్‌సైట్‌కు వెళ్ళండి. అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్ళి, మీకు నచ్చిన భాషను ఎంచుకోండి.

2: అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోండి. "మై ఆధార్" విభాగంలోకి వెళ్ళి, "గెట్ ఆధార్"పై క్లిక్ చేసి, ఆపై "బుక్ యాన్ అపాయింట్‌మెంట్"ను ఎంచుకోండి.

3: నగరం/ప్రాంతం ఎంచుకోండి. సెర్చ్ బార్‌లో మీ నగరం లేదా ప్రాంతం ఎంటర్ చేసి, "ప్రొసీడ్ టు బుక్ అపాయింట్‌మెంట్" బటన్ నొక్కండి.

4: జనరేట్ చేయండి. యాక్టివ్‌గా ఉన్న మొబైల్ నంబర్ (ఇది మీ రిజిస్టర్డ్ నంబర్ కానవసరం లేదు) మరియు స్క్రీన్‌పై చూపిన క్యాప్చా కోడ్‌ను ఇవ్వండి. ఆపై "జనరేట్ " నొక్కండి.

5: వెరిఫై చేయండి. మీకు వచ్చినని ఇచ్చిన చోట ఎంటర్ చేసి, ముందుకు వెళ్ళడానికి "వెరిఫై " క్లిక్ చేయండి.

6: వివరాలు నింపండి. మీ ఆధార్‌లో ఉన్న విధంగా అవసరమైన వివరాలను ఫామ్‌లో నింపండి:

**12 అంకెల ఆధార్ నంబర్**

**పూర్తి పేరు (ఆధార్‌లో ఉన్నట్లుగా)**

**పుట్టిన తేదీ**

**అవసరమైన సేవ రకం**

**రాష్ట్రం, నగరం**

**మీరు కోరుకునే ఆధార్ సేవా కేంద్రం**

7: మొబైల్ నంబర్ అప్‌డేట్ సర్వీస్ ఎంచుకోండి. అందుబాటులో ఉన్న సేవల నుండి మీ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయడాన్ని ఎంచుకోండి.

8: తేదీ, సమయం ఎంచుకోండి. "నెక్స్ట్" క్లిక్ చేసి, అపాయింట్‌మెంట్ కోసం మీకు నచ్చిన తేదీ, సమయాన్ని ఎంచుకోండి.

9: బుకింగ్ నిర్ధారించండి. మీరు ఎంటర్ చేసిన అన్ని వివరాలను జాగ్రత్తగా చూసుకోండి. అన్ని సరిగ్గా ఉంటే, బుకింగ్‌ను పూర్తి చేయడానికి "సబ్మిట్" క్లిక్ చేయండి.

10: ఆధార్ సేవా కేంద్రానికి వెళ్ళండి. ఎంచుకున్న రోజున, మీ అపాయింట్‌మెంట్ ప్రకారం ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లి, మీ వంతు కోసం వేచి ఉండండి.

11: బయోమెట్రిక్ వెరిఫికేషన్. మీ మొబైల్ నంబర్‌కు మార్పులు చేయడానికి ముందు అధికారి మీ గుర్తింపును బయోమెట్రిక్ వెరిఫికేషన్ ద్వారా ధృవీకరిస్తారు.

12: రుసుము చెల్లించి రసీదు పొందండి. అప్‌డేట్‌ను పూర్తి చేయడానికి రూ. 50 రుసుము చెల్లించండి. మీకు (అప్‌డేట్ రిక్వెస్ట్ నంబర్) ఉన్న ఒక రసీదు వస్తుంది. ఈ నంబర్ ఉపయోగించి మీ మొబైల్ నంబర్ అప్‌డేట్ స్థితిని ఆన్‌లైన్‌లో ట్రాక్ చేయవచ్చు.

ఆధార్ కార్డులో అక్షర దోషాలు సరిచేయండి ఇలా: మీ పేరులో అక్షర దోషాలను ఆన్‌లైన్‌లో సరిచేసుకోవచ్చు, మీ మొబైల్ నంబర్ రిజిస్టర్ అయి ఉంటే ఇది సాధ్యం. అయితే, ముఖ్యమైన పేరు మార్పులకు లేదా ఆన్‌లైన్ అప్‌డేట్‌లు సాధ్యం కానప్పుడు, ఆధార్ సేవా కేంద్రాన్ని సందర్శించడం మంచిది.

1: అప్‌డేట్ పోర్టల్‌ను సందర్శించండి. అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లి, ఆధార్ సెల్ఫ్-సర్వీస్ అప్‌డేట్ విభాగాన్ని తెరవండి.

2: మీ ఖాతాలోకి లాగిన్ అవ్వండి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ఉపయోగించి లాగిన్ అవ్వండి. మీ ఫోన్‌కు వచ్చిన ని ఎంటర్ చేసి మీ గుర్తింపును ధృవీకరించండి.

3: అప్‌డేట్ అభ్యర్థనను ప్రారంభించండి. మీ ఆధార్ వివరాలను ఆన్‌లైన్‌లో మార్చడానికి అనుమతించే ఆప్షన్ క్లిక్ చేయండి.

4: సవరించాల్సిన సమాచారాన్ని ఎంచుకోండి. మీరు అప్‌డేట్ చేయాలనుకుంటున్న నిర్దిష్ట ఫీల్డ్‌ను ఎంచుకోండి ఉదాహరణకు, పేరులో అక్షర దోషాన్ని సరిచేయడం.

5: సరైన వివరాలను ఇవ్వండి. మీరు మీ ఆధార్‌లో ఎలా కనిపించాలనుకుంటున్నారో సరిచేసిన సమాచారాన్ని అలానే ఎంటర్ చేయండి.

6: సహాయక పత్రాలను అప్‌లోడ్ చేయండి. మీరు అభ్యర్థిస్తున్న మార్పులకు మద్దతు ఇచ్చే చెల్లుబాటు అయ్యే పత్రాలను (ఉదాహరణకు, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, సరైన స్పెల్లింగ్ ఉన్న ఓటరు అటాచ్ చేయండి.

7: సరిచూసి నిర్ధారించండి. మీరు ఎంటర్ చేసిన అన్ని వివరాలను మళ్ళీ సరిచూసుకోండి. సరిచూసిన తర్వాత, మీ అభ్యర్థనను ప్రాసెసింగ్ కోసం సబ్మిట్ చేయండి. ఈ అప్‌డేట్ కోసం ఆన్‌లైన్‌లో రూ. 50 రుసుము చెల్లించాల్సి రావచ్చు.

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రెడిట్ కార్డ్ ఇదే.. ఖర్చు లిమిట్ తెలిస్తే షాకవుతారు!



నేటి కాలంలో క్రెడిట్ కార్డులు నిత్య జీవితంలో ఒక అంతర్భాగంగా మారిపోయాయి. ఉద్యోగులు ఒకటి కన్నా ఎక్కువ కార్డులు వాడడం సర్వసాధారణం. సినిమా టికెట్లు, రివార్డ్ పాయింట్లు, ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ వంటి అనేక ప్రయోజనాల కోసం చాలా మంది వీటిని ఇష్టపడతారు. అయితే, సరైన పద్ధతిలో వాడకపోతే ఇవి ఆర్థికంగా తలనొప్పిగా మారే ప్రమాదం కూడా ఉంది. కానీ, మీకు తెలుసా... ప్రస్తుతం క్రెడిట్ కార్డులు ఎంతగా ప్రాచుర్యం పొందాయో మనందరికీ తెలుసు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన అత్యంత ప్రత్యేకమైన ఒక క్రెడిట్ కార్డ్ ఉంది. అది అందరికీ అందుబాటులో ఉండదు, కేవలం ఆహ్వానం ద్వారా మాత్రమే లభిస్తుంది.

అదే అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచురియన్ కార్డ్. ఇది కేవలం కొద్దిమంది అత్యంత సంపన్న వ్యక్తులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇంతకీ ఆ కార్డు ఏంటి? దాని ప్రత్యేకతలు, షాకింగ్ ఖర్చు పరిమితి ఏంటో తెలుసుకుందాం.

### అమెక్స్ బ్లాక్ కార్డ్ ఎందుకు అంత ప్రత్యేకం?

**ప్రత్యేక ఆహ్వానం ద్వారా మాత్రమే:** ఈ కార్డును పొందడం అంత సులువు కాదు. అమెరికన్ ఎక్స్‌ప్రెస్ బ్యాంక్ ప్రత్యేక ఆహ్వానం ద్వారా మాత్రమే దీనిని జారీ చేస్తుంది. ఈ ఆహ్వానం అత్యంత ధనవంతులకు మాత్రమే వెళుతుంది.

**పరిమిత సంఖ్యలో జారీ:** ప్రపంచవ్యాప్తంగా కేవలం లక్ష మందికి మాత్రమే ఈ కార్డును జారీ చేశారు. భారతదేశంలో, మీడియా నివేదికల ప్రకారం, సుమారు 200 మంది వద్ద మాత్రమే ఈ కార్డు ఉంది. ఈ కార్డును 2013లో భారతదేశంలో కూడా విడుదల చేశారు.

**అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచురియన్ కార్డ్ ప్రయోజనాలు:** ఈ ప్రీమియం కార్డ్ హోల్డర్‌లు ఎన్నో ప్రత్యేకమైన ప్రయోజనాలను పొందుతారు, వాటిలో కొన్ని

**ఫైన్ డైనింగ్:** ప్రపంచంలోని అత్యుత్తమ రెస్టారెంట్‌లలో ప్రత్యేక ప్రవేశం మరియు రిజర్వేషన్లు.

**లగ్జరీ వసతి:** విలాసవంతమైన హోటళ్ళలో ప్రత్యేక ప్రయోజనాలు, అప్‌గ్రేడ్‌లు ప్రత్యేక సేవలు.

**ప్రైవేట్ ఎయిర్ ట్రావెల్:** ప్రైవేట్ జెట్ ఛార్టర్ ఎంపికలు ప్రత్యేక విమానయాన ప్రయోజనాలు.

**విమానాశ్రయ సేవలు:** ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లోని 1400 విమానాశ్రయాలలో వేగవంతమైన విఐపి సేవలు లభిస్తాయి.

**వ్యక్తిగత కన్సియర్జ్:** కార్డ్ హోల్డర్‌ల కోసం వ్యక్తిగత కన్సియర్జ్ సేవలు అందుబాటులో ఉంటాయి, ఇది ప్రయాణ ఏర్పాట్లు, ఈవెంట్ టికెట్లు మరియు మరెన్నో విషయాలలో సహాయపడుతుంది.

**అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచురియన్ కార్డ్ ఖర్చు పరిమితి:** ఈ కార్డుకు ఉన్న ఖర్చు పరిమితి నిజంగా షాకింగ్! ఈ కార్డును పొందిన వారికి రూ. 10 కోట్ల వరకు ఖర్చు పరిమితి ఉంటుంది. దీనిని బట్టి ఈ కార్డు ఎంత ప్రీమియం అనేది అర్థం చేసుకోవచ్చు. అమెరికన్ ఎక్స్‌ప్రెస్ బ్యాంక్ అత్యంత సంపన్నులకు మాత్రమే ఈ ఆహ్వానాలను పంపుతుంది కాబట్టి, వారి ఖర్చు సామర్థ్యాన్ని బట్టి ఈ పరిమితిని నిర్ణయిస్తుంది. అమెక్స్ బ్లాక్ కార్డ్ కేవలం ఆర్థిక స్థితికి మాత్రమే కాకుండా, ఒక ప్రత్యేకమైన జీవనశైలికి కూడా ప్రతీక. ఇది కేవలం ఒక క్రెడిట్ కార్డ్ కాదు, ఇది ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన వాటిలో ఒకటిగా పరిగణించబడుతుంది.

## ఆన్‌లైన్‌లో ఓటర్ ఐడీ కార్డును ఎలా డౌన్‌లోడ్ చేయాలో తెలుసా?




ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిజిటల్ ఓటర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే పూర్తి..

ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా ఇంకా డౌన్‌లోడ్ చేసుకోలేదా? ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం, డౌన్‌లోడ్ చేసుకోవడం ఒకటే ప్రక్రియ. దీని కోసం మీరు సైబర్ కేఫ్‌కి, మీ సేవా, ఆన్‌లైన్ సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఓటరు కార్డు లేకపోవడంతో చాలాసార్లు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మీకు ఓటర్ ఐడి లేకపోతే మీరు మీ ఓటు వేయలేరు. కానీ ఇప్పుడు మీరు చాలా సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిజిటల్ ఓటర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే పూర్తి ప్రక్రియను తెలుసుకోండి. ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయడమే కాకుండా, మీరు డిజిలాకర్‌లో మీ ఓటర్ ఐడిని కూడా అప్‌లోడ్ చేయవచ్చు.

**ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్:**

ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవడానికి ముందుగా భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ https://voterportal.eci.gov.in% ýñ<' %https://old.eci.gov.in/e-epic కి వెళ్లండి . దీని కోసం ఖచ్చితంగా పోర్టల్‌లో ఖాతాను సృష్టించండి. ఇక్కడ అవసరమైన వివరాలను పూరించడం ద్వారా మీరు లాగిన్ చేయవచ్చు. ఇప్పుడు మీ ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డ్ నంబర్‌ను నమోదు చేయండి. ఇది కాకుండా ఫారమ్ రిఫరెన్స్ నంబర్‌ను నమోదు చేసి, రాష్ట్రాన్ని ఎంచుకోండి.

### డిజిటల్ ఇ- ఎపిక్ ఓటర్ ఐడి కార్డ్ డౌన్‌లోడ్

ఇప్పుడు మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీని పూరించండి. అలాగే ఓటర్ కార్డ్‌ని డౌన్‌లోడ్ చేసుకునే ఎంపికపై క్లిక్ చేయండి. మీరు డౌన్‌లోడ్ పై క్లిక్ చేస్తే, ఓటరు కార్డు ఫైల్ డౌన్‌లోడ్ అవుతుంది.

### చిరునామా మార్చడానికి..

ఈ డిజిటల్ ఓటరు గుర్తింపు కార్డు సహాయంతో డూప్లికేట్ ఐడీ కార్డును తయారు చేసుకోవచ్చు. ఇది మాత్రమే కాదు, మీరు మీ చిరునామాను మార్చడానికి కూడా దీన్ని ఉపయోగించవచ్చు. మీరు పోర్టల్‌లో నేరుగా ఆన్‌లైన్‌లో చిరునామా మార్పు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మీ వివరాలను అప్‌డేట్ చేసినప్పుడు, మీరు సరైన ఓటర్ కార్డును కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# రూ.500 కోట్ల క్లబ్‌లో 'కాంతార చాప్టర్ 1'.. బాక్సాఫీస్ దగ్గర మాస్ ఊచకోత



కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన కాంతార చాప్టర్ 1 చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. కాంతార సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. మొదటిరోజు నుంచే బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న ఈ చిత్రం తాజాగా మరో అరుదైన రికార్డును అందుకుంది. విడుదలైన 9 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.509 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. మరోవైపు ఈ వీకెండ్ కూడా థియేటర్‌లలో పెద్ద సినిమాలేవి లేకపోవడంతో కాంతార మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశం ఉంది.

# హారర్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'.. ఓటీటీ, టెలివిజన్ రిలీజ్ డేట్ ఇదే!



యువ కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'కిష్కింధపురి'. ఈ సినిమాకు కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది. హారర్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం మిరాయ్‌కి పోటిగా సెప్టెంబర్ 12న వచ్చి సూపర్ హిట్‌ను అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో ఈ సినిమా అక్టోబర్ 17 నుంచి తెలుగులో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మరోవైపు దీపావళి కానుకగా అక్టోబర్ 19న ఈ చిత్రం టెలివిజన్ జీ తెలుగులో సాయంత్రం 6 గంటలకు ప్రసారం కాబోతున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రాఘవ్ (బెల్లంకొండ సాయి శ్రీనివాస్), మైథిలి (అనుపమ) ఘోస్ట్ వాకింగ్ పేరుతో హాంటెడ్ హౌస్ టూర్స్ నిర్వహిస్తుంటారు. అలా 11 మందితో కలిసి పాడుబడిన సువర్ణమాయ రేడియో స్టేషన్‌కి వెళ్తారు. అక్కడ వేదవతి అనే ఆత్మ వాయిస్ వినిపిస్తుంది. లోపలికొచ్చిన వారందరినీ వదిలిపెట్టనని హెచ్చరిస్తుంది. ఆ తర్వాత ఏం జరిగింది? అసలు వేదవతి ఎవరు? ఎందుకు ఆత్మగా మారింది? సువర్ణమాయ నుంచి బయటపడటానికి రాఘువ్ ఎలాంటి ప్రయత్నాలు చేశాడనేది మిగతా కథ.

# ఆ.. అవకాశం రావాలని కోరుకుంటున్నా




'ఇద్దరు అమ్మాయిలు, అబ్బాయి ఉన్నప్పుడు ట్రై యాంగిల్ లవ్ స్టోరీ అనుకుంటారు. కానీ 'తెలుసు కదా'లో ఒక యూనిక్ పాయింట్‌ని టచ్ చేశాం. అది ఇప్పుడు రివీల్ చేయకూడదు. సినిమా చూసినప్పుడు ప్రేక్షకులు ఖచ్చితంగా సర్‌ప్రైజ్ అవుతారు' అని కథానాయిక శ్రీనిధి శెట్టి అన్నారు. 'మిరాయ్' లాంటి పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈనెల 17న సినిమా విడుదల కానున్న సందర్భంగా నాయిక శ్రీనిధి శెట్టి మీడియాతో ముచ్చటించారు. ఫస్ట్ టైం లవ్ స్టోరీ చేయటం చాలా హ్యాపీగా ఉంది. నాకు రొమాంటిక్ స్టోరీస్ చేయడం ఇష్టం. 'కేజీఎఫ్, హిట్ 3' యాక్షన్, చాలా బ్లడ్ బాత్ ఉన్న సినిమాలు. 'తెలుసు కదా' ఒక లైట్ హార్టెడ్ మూవీ. చాలా కొత్తగా ట్రై చేశాం. ఇందులో లవ్, ఎమోషన్, లాఫ్, సాంగ్స్.. అన్ని కమర్షి యల్ ఎలిమెంట్స్ ఉంటాయి. సినిమా చూసిన తర్వాత ఆడియన్స్ మంచి రొమాంటిక్ డ్రామాని ఫీల్ అవుతారు.దర్శకురాలు నీరజ చాలా ప్యాషన్‌తో సినిమా చేశారు. ఆమె విజన్ ఆడియన్స్‌కి ఖచ్చితంగా కనెక్ట్ అవుతుంది. ఈ సినిమాలో ఉన్న స్పెషాలిటీ ఏంటంటే, ఇదొక మంచి ఫీల్ గుడ్ ఎంటర్టైనర్. ఇందులో చాలా కొత్త పాయింట్ వుంది. ఇందులో మూడు క్యారెక్టర్స్ ఆడియన్స్‌కి బాగా కనెక్ట్ అవుతాయి. థియేటర్స్‌లో చూస్తున్నప్పుడు ఎంజాయ్ చేస్తారు. ముఖ్యంగా సిద్ధు క్యారెక్టర్‌ని చాలా ఎంజాయ్ బాగా చేస్తారు.

# ఫ్యామిలీస్టార్' తర్వాత విజయ్, దిల్ రాజు కొత్త సినిమా



విజయ్ దేవరకొండ దిల్ రాజు కలిసి మరోసారి పనిచేయనున్నారు. వీరిద్దరూ కలిసి ఇప్పటికే ఫ్యామిలీస్టార్ సినిమాను అందించారు. దర్శకుడు పరశురామ్ తెరకెక్కించిన ఈ చిత్రం అనుకున్నంత రేంజ్‌లో అయితే మెప్పించలేదు. అయితే, మరోసారి విజయ్ దేవరకొండతో కలిసి ఒక ప్రాజెక్ట్ చేస్తానని నిర్మాత దిల్‌రాజు గతంలోనే ప్రకటించారు. ఈ క్రమంలోనే సరికొత్తగా యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. విజయ్ దేవరకొండ కొత్త చిత్రం అక్టోబర్ 11న ప్రారంభం కానుంది. ఈ మూవీని దర్శకుడు రవికిరణ్ కోల తెరకెక్కించనున్నారు. గతంలో రవికిరణ్ డైరెక్ట్ చేసిన 'రాజా వారు రాణి గారు' సినిమా క్లాసిక్ లవ్ స్టోరీగా ప్రేక్షకులను మెప్పించింది. అయితే, ఇప్పుడు యాక్షన్ సినిమా కోసం ఆయన పనిచేయనున్నారు. ఈ మూవీకి 'రౌడీ జనార్ధన' అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్లు సమాచారం. అక్టోబర్ 16 నుంచే ముంబైలో షూటింగ్ ప్రారంభం కానున్నట్లు టాక్. %ూఎజ% బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో దిల్ రాజు ఈ మూవీని నిర్మిస్తున్నారు. 2026లో ఈ మూవీ విడుదల కానుంది. ఇందులో హీరోయిన్‌గా కీర్తి సురేష్ నటించనున్నట్లు తెలుస్తుంది.

## 'కాకతీయ మెస్‌లో ఫ్లై.. సుబ్బయ్య హెూటల్లో పప్పు'.. ఫుల్ ఫన్నీగా ఫంకీ టీజర్



యంగ్ హీరో విశ్వక్ సేన్ నటిస్తోన్న తాజా చిత్రం ఫంకీ ఈ మూవీకి జాతిరత్నాలు' సినిమాతో బోలెడంత క్రేజ్ తెచ్చుకున్న అనుదీప్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో కయాద్ లోహర్ హీరోయిన్‌గా కనిపించనుంది.తాజాగా రిలీజైన టీజర్ చూస్తే అనుదీప్ కామెడీ మార్క్ కనిపిస్తోంది. టీజర్ ప్రారంభంలో వచ్చే డైలాగ్‌తోనే నవ్వులు తెప్పించాడు. చిన్నప్పుడు మా అమ్మ మాటలు అస్సలు వినలేదు.. ఏం చెప్పారండి.. చెప్పాను కదా ఏం వినలేదని.. అంటూ నవ్వులు పూయించాడు. ఆ తర్వాత విశ్వక్ సేన్ పంచ్ డైలాగ్స్ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. నేను ఇంత పెద్ద డైరెక్టర్ అవ్వడానికి కారణం ఈ స్కూలే.. ఇక్కడ చదివాను కాబట్టే నాకు చదువుపై విరక్తి పుట్టింది.. అందుకే సినిమాల్లోకి వెళ్లా అంటూ విశ్వక్ సేన్ చెప్పిన డైలాగ్ ఫ్యాన్స్‌ను అలరిస్తోంది. కాగా.. ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వీకే నరేశ్, వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' తాజా అప్‌డేట్ .. విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చిన నిర్మాత




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు మరోసారి ఉత్సాహాన్ని కలిగించే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇటీవల విడుదలైన చిత్రం మంచి విజయాన్ని నమోదు చేయడంతో, ఇప్పుడు అభిమానుల చూపు పూర్తిగా ఆయన తదుపరి ప్రాజెక్ట్ "ఉస్తాద్ భగత్ సింగ్ మీదే ఉంది. ఇంతకు ముందు ఈ చిత్రం 2026 మహాశివరాత్రి సందర్భంగా విడుదలవుతుందన్న వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. అయితే తాజా ఇంటర్వ్యూలో నిర్మాత రవి కిరణ్ ఈ అంశంపై స్పందిస్తూ స్పష్టతనిచ్చారు. రవి కిరణ్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ తన భాగం షూటింగ్ పూర్తిచేశారు. దర్శకుడు హరీష్ శంకర్ రేపటి నుంచి కొత్త షెడ్యూల్ మొదలుపెడుతున్నారు. షూటింగ్‌లో ఇంకా 20 నుంచి 25 రోజుల పని మిగిలి ఉంది. ఆ తర్వాత నిర్మాణం పూర్తవుతుంది. ప్రేక్షకులకి అనుకూలంగా ఉండే డేట్‌ని చూసి మూవీని రిలీజ్ చేస్తామని రవి కిరణ్ అన్నారు.దీంతో సమ్మర్ 2026లో సినిమా థియేటర్లకు వచ్చే అవకాశం ఉన్నట్లు ట్రేడ్ వర్గాల్లో చర్చలు నడుస్తున్నాయి. అయితే నిర్మాత మాత్రం ఇంకా అధికారిక విడుదల తేదీ నిర్ణయించలేదని చెప్పారు. ఈ సినిమాను హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. గతంలో 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరూ మళ్లీ కలుస్తుండటంతో అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి. ఈ మూవీకి సంగీతం దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. ఈ ముగ్గురు కాంబినేషన్‌లో సినిమా వస్తుంది అంటే మరోసారి మాస్ ఫ్యాన్స్ కి పండగే అని చెప్పాలి. చిత్రంలో రాశీ ఖన్నా, శ్రీలీలా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ ఇద్దరూ టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉన్న నటీమణులు. బ్యూటీతో పాటు పెర్ఫామెన్స్ పరంగా కూడా ఈ చిత్రానికి వారు కీలకంగా మారనున్నారు. తాజాగా విడుదలైన %నా+% మూవీ విజయంతో పవన్ స్టార్డమ్ మరింత పటిష్టంగా మారింది. దీని ప్రభావం 'ఉస్తాద్ భగత్ సింగ్'పైన భారీగా కనిపిస్తోంది. పవన్ పాత్ర స్టైల్, పవర్, మాస్ యాంగిల్ అన్నీ కలగలిసిన క్యారెక్టర్‌గా డిజైన్ చేశారని సమాచారం. ఈ సినిమాతోను పవన్ మరో మంచి హిట్ కొట్టడం ఖాయం అంటున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332